News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :8 | ఖమ్మం | బుధవారం ఫిబ్రవరి 26, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

శివరాత్రివేళ ఒక్కసారిగా పుణ్యనదులు, పుణ్యక్షేత్రాలు జనవాహినితో సందడిగా ఉంటాయి. ఒక సమైక్యతకీ, సమన్వయానికీ సంకేతమిది. భాషలు, ఆచార వ్యవహారాలు, కట్టూ బొట్టూ ఇలాంటి తేడాలు ఎన్ని ఉన్నా భారతీయులందరూ ఒకే శివభావంతో ఒక్కటిగా మసలే సుదినమిది. దేవదానవులు క్షీరసాగర మథనం చేసినప్పుడు ముందుగా పుట్టిన హాలాహలాన్ని ఉండలా చేసుకుని కంఠంలో ఉంచి కాపాడిన వాడు శివుడు. ఆ తరువాతపాలకడలిని మథించగా వచ్చిన అద్భుతమైన వస్తువులన్నింటినీ దేవదానవులే పంచుకున్నారు. అవేవీ శివుడు స్వీకరించలేదు. ఆశించలేదు. ఈ లీలద్వారా జగత్పాలకుడైన శివుడు,పాలకులు ఎలా ఉండాలో బోధించాడు.



# శివోహం

## నేడు మహాశివరాత్రి



మహాశివుడికి ఎంతో ఇష్టమైన రోజు మహా శివరాత్రి. అందుకే భక్తులు ఆ రోజంతా శివ నామాన్ని స్మరిస్తారు. రాత్రంతా జాగారం చేస్తారు. భోళా శంకరుడిని ప్రసన్నం చేసుకునేందుకు ఉపవాసం ఉంటారు. భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. అన్ని శైవ క్షేత్రాల్లో అంగరంగ వైభవంగా ఉత్సవాలు చేస్తారు. తెలంగాణలో ఎన్నో శైవ క్షేత్రాలు ఉన్నాయి. అందులో కొన్నింటి గురించి తెలుసుకుందాం.



వివరాలు 2లో..

ముస్తాబైన శివాలయాలు, ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి, ఉపవాస దీక్షల్లో భక్తులు

## ప్రపంచ లైఫ్ సైన్సెస్ హబ్ గా హైదరాబాద్

### ఫ్యూచర్ సిటీ కిందే గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధి

- ఏపీలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తాం
- ప్రపంచ లైఫ్ సెన్సెస్ రాజధానిగా హైదరాబాద్ మారిందన్న రేవంత్ రెడ్డి
- పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్న ముఖ్యమంత్రి
- పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామన్న రేవంత్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న బయో ఆసియా సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మారిందని అన్నారు. ఈ సదస్సుతో హైదరాబాద్‌కు అంతర్జాతీయంగా పేరు వచ్చిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ప్రపంచ ప్రసిద్ధ ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఉన్నాయని అన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా తమ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యపై పెట్టుబడులు బాగా పెరిగాయని వివరించారు. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లను తయారుచేశామని పేర్కొన్నారు. నిపుణుల కృషితో జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నామని

వివరాలు 2లో..

## ఏపీ ఫైబర్ నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య

- ఏపీ ఫైబర్ నెట్ లో కీలక పరిణామాలు
- చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా
- ఎండీ పదవి నుంచి దినేశ్ కుమార్ బదిలీ
- తాజా కొత్త ఎండీని నియమించిన కూటమి ప్రభుత్వం



ఏపీ ఫైబర్ నెట్ లో కీలక పరిణామాలు చోటు చేసుకోవడం తెలిసిందే. ఫైబర్ నెట్ చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేయడం, ఫైబర్ నెట్ ఎండీ దినేశ్ కుమార్ ను రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో..

# మార్చి 1న లక్ష రేషన్ కార్డులు

ఒక్క రోజే భారీ మొత్తంలో పంపిణీకి ఏర్పాట్లు

- హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో డిస్ట్రిబ్యూషన్
- మార్చి 8 తర్వాత మిగతా ప్రాంతాల్లో పంపిణీ!

ఒక్క రోజే లక్ష రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 1వ తేదీన వీటిని పంపిణీ చేయనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో ఉన్న జిల్లాల్లో వీటిని పంపిణీ చేయడం లేదు. ఆ రోజు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉంటుంది. ఒకే రోజు లక్ష రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మిగతా జిల్లాల్లో




వివరాలు 2లో..

## జగన్ వైఖరి నచ్చకే విజయసాయిరెడ్డి వెళ్లిపోయారు



- జగన్ అసెంబ్లీకి వచ్చి మూసుకుని కూర్చోవాలన్న గంటా
- అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికే అసెంబ్లీకి వచ్చారని విమర్శ
- వైసీపీని వీడేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ముగిసిన ప్రచారం.. రేపు పోలింగ్




గురువారం ( ఫిబ్రవరి 27 ) పట్టభద్రుల, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, మెదక్ ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి.ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి, నల్గొండ - ఖమ్మం - వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి

వివరాలు 2లో..

## పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్ తప్పనిసరి..

### తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

- సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా అన్ని పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి
- తొమ్మిదో తరగతికి 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు
- పదో తరగతికి 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు




తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా ఇతర బోర్డు పాఠశాలల్లోనూ తెలుగును తప్పనిసరిగా బోధించాలని ఆదేశించింది. తొమ్మిదో తరగతి వారికి 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేసేలా చూడాలని విద్యాశాఖకు సూచించింది. పదో తరగతికి 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు విద్యాశాఖకు మార్గదర్శకాలు జారీ చేసింది.

## పదవుల కోసం కాదు.. నిధుల కోసమే

### అందుకే కేంద్రానికి అనకండిషనల్ సపోర్ట్

- స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం... రైల్వే జోన్ తెచ్చుకున్నాం: మంత్రి లోకేశ్
- శాసనమండలిలో వైసీపీ సభ్యుల వ్యాఖ్యలకు మంత్రి లోకేశ్ సమాధానం
- రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇస్తున్నామన్న మంత్రి
- అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించామని వెల్లడి

వివరాలు 2లో..



## ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇస్తే.. మేమే తేలుస్తాం



తెలంగాణ రాజకీయా లను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కేసులో నిందితులను బీజేపీ ప్రభుత్వం కాపాడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. కేసును సీబీఐకి అప్పగిస్తే..

వివరాలు 2లో..



## అతనే సత్యవర్ధన్ అని తెలీదు

- మా ఇంటికొచ్చాడు.. రాత్రికి విశ్రాంతి తీసుకున్నాడు
- మర్నాడు మావాళ్లతో కలిసి వెళ్లిపోయాడు
- నా ఫోన్లు ఎక్కడ పెట్టానో గుర్తులేదు
- తొలి రోజు కస్టడీలో వంశీ పొంతన లేని సమాధానాలు

వివరాలు 2లో..

# శివోహం.. నేడు మహాశివరాత్రి

**కొమురవెల్లి మల్లన్న**

ఈ క్షేత్రం సిద్దిపేట జిల్లాలో ఉంది. ఇక్కడ శివరాత్రి రోజు వైభవంగా ఉత్సవాలు చేస్తారు. ఈ ఆలయంలోని మల్లికార్జునస్వామి విగ్రహాన్ని 'పుట్టమన్ను'తో చేశారు. అది కూడా 500 సంవత్సరాల క్రితం. అయినా నేటికీ చెక్కుచెదరలేదు. అంతేకాదు స్వామి విగ్రహంలో నాభి వద్ద 'పుట్టు లింగం' ఉందని భక్తులు చెప్తుంటారు. యాదవుల ఆడపడచు 'గొల్ల కేతమ్మ'ను, లింగ బలిజల ఆడపడచు 'బలిజ మేడమ్మ'ను మల్లన్నస్వామి పెళ్లి చేసుకున్నారు.

అందుకే స్వామికి రెండు వైపులా.. గొల్ల కేతమ్మ, బలిజ మేడమ్మ విగ్రహాలు ప్రతిష్ఠించారు' అని భక్తులు చెప్తుంటారు. ఇక్కడ ఏటా సంక్రాంతితో మొదలయ్యే ఉత్సవాలు ఉగాది వరకూ సాగుతాయి. అందులో భాగంగా నిర్వహించే 'పట్నంవారం' ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. ఆలయంలో శివరాత్రి రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తుతారు.

**కీసర గుట్ట**

ఇది హైదరాబాదుకు ముప్పై కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ రామలింగేశ్వర స్వామి భవానీసమేతుడై కొలువుదీరాడు. ఈ క్షేత్రం గురించి ఒక కథ ప్రచారంలో ఉంది. 'శ్రీరాముడు, సీత, ఆంజనేయుడు పరవశించి పోయి శివలింగాన్ని ప్రతిష్ఠించాలి అనుకున్నారు. అందుకోసం శ్రీరాముడు వారణాసి నుంచి లింగాన్ని తీసుకురమ్మని ఆంజనేయుడికి చెప్పాడు. అయితే ఆంజనేయుడు సరైన లింగాన్ని ఎంచుకోలేక 101 శివ లింగాలను తీసుకొచ్చాడు.

కానీ అప్పటికే ముహూర్తం మించిపోవడంతో స్వయంగా శివుడే ప్రత్యక్షమై లింగాన్ని రాముడికి ఇచ్చాడు. హనుమంతుడు వచ్చే సరికి లింగ ప్రతిష్ఠ పూర్తయింది. తాను తెచ్చిన లింగాలను ప్రతిష్ఠించలేదనే కోపంతో లింగాలన్నింటినీ విసిరివేశాడు ఆంజనేయుడు. దాంతో కీసర గుట్ట పరిసరాల్లో లింగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి' అని చెప్తున్నారు భక్తులు. అందుకే ఇప్పటికీ ఈ ప్రాంతంలో చాలా శివ లింగాలు కనిపిస్తుంటాయి.

**కాళేశ్వరం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉంది. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒకే పానవట్టంపై రెండు లింగాలు ఉండటం కాళేశ్వరాలయం ప్రత్యేకత. పురాణాల్లో కూడా ఈ క్షేత్ర ప్రస్తావన ఉంది. ఆలయంలో మొదట కాళేశ్వరుడిని(యముడు) పూజించి తర్వాత ముక్తేశ్వరుడిని (శివుడు) పూజిస్తే స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. 'ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులందరికీ స్వామి ముక్తిని ప్రసాదించడంతో అందరి పాపాలు తొలగిపోయి యముడికి పని లేకుండా పోయిందట. దాంతో యముడు శివుడితో మొరపెట్టుకుంటాడు. అప్పుడు శివుడు యముడిని కూడా లింగాకారంలో తన పక్కనే కొలువుదీరమని చెప్పాడు. లింగాకారంలో ఉన్నయముడిని పూజించకుండా వెళ్లేవాళ్లకు ముక్తి దొరకదు. అలాంటి వాళ్లను యముడు నరకానికి తీసుకుపోవచ్చని శివుడు చెప్పాడ'ని భక్తులు చెప్తుంటారు. మరో విశేషం ఏంటంటే.. ఇక్కడి లింగంలో రెండు రంధ్రాలుంటాయి. వీటిలో నీటిని పోస్తే ఆలయానికి దగ్గరలో ఉన్న గోదావరి, ప్రాణహిత సంగమంలో కలుస్తాయట.

**వేములవాడ రాజన్న**

తెలంగాణలో ఎంతో పేరుగాంచిన శైవక్షేత్రం. రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఉంది. ఇక్కడ శివుడు శ్రీరాజరాజేశ్వరుడిగా కొలువుదీరాడు. 'వృత్రాసురుని చంపిన ఇంద్రుడుబ్రహ్మహత్యాదోషాన్నినివారించుకునేందుకు అనేక పుణ్యక్షేత్రాలను దర్శించాడు. అయినా ఆయనకు దోష నివారణ కాకపోవడంతో బృహస్పతి సూచనతో రాజేశ్వరక్షేత్రాన్ని దర్శించుకున్నాడు. దాంతో వెంటనే దోష నివారణ జరిగింద'ని భక్తులు చెప్తుంటారు. వేములవాడలో రాజరాజేశ్వరీ అమ్మవారి, కాశీ విశ్వేశ్వర, కోదండ రామ, ఉమా మహేశ్వర, బాలా త్రిపురసుందరీ దేవి, బాల రాజేశ్వర, విఠలేశ్వర, సోమేశ్వర, భీమేశ్వర, కనకదుర్గ, మహాలక్ష్మి ఆలయాలు, బద్ది పోచమ్మ ఆలయాలు కూడా ఉన్నాయి.

# ప్రపంచ లైఫ్ సైన్సెస్ హబ్ గా హైదరాబాద్

- మొదటి పేజి తరువాయి

ఆయన తెలిపారు.పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ సహా భారీ ప్రాజెక్టులు వస్తున్నట్లు చెప్పారు. భారత ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా హైదరాబాద్ మారిందని అన్నారు. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రానిక్ వాహనాల విక్రయం హైదరాబాద్ లోనే నమోదవుతోందని అన్నారు. తెలంగాణ ఆర్టీసీలోకి 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువస్తున్నామని ఆయన అన్నారు.

ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా చేస్తామని తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటి అనేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా నగరాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను రేడియల్ రోడ్లతో అనుసంధానం చేస్తామని అన్నారు. రేడియల్ రోడ్లకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో మెగా డ్రైపోర్టును అభివృద్ధి చేస్తామని చెప్పారు.

ఆవిష్కరణలు పరిశోధన, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా హైదరాబాద్ మారాలని ఆకాంక్షించారు. అమెజాన్ సంస్థ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించిందని తెలిపారు. ఆయా కంపెనీలు ఇక్కడి అనుకూలతలను, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని దిగ్గజ కంపెనీలను కోరుతున్నామని అన్నారు. సులభతర పారిశ్రామిక విధానంతో మద్దతిచ్చేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు.దేశ విదేశాల నుంచి పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్‌గా ఉన్నామని చెప్పారు. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దావోస్ వేదికగా రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. విభిన్న రంగాల్లో 50 వేల ఉద్యోగాలు రానున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. లైఫ్ సైన్సెస్‌లో గత ఏడాది రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని అన్నారు. 150కి పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు వచ్చాయన్నారు.

ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గ్రీన్, ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు ఎంవోయూలు చేసుకున్నట్లు చెప్పారు. మరో నాలుగు ఎంఎన్‌సీలకు స్వాగతం పలుకుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పాతికేళ్లుగా హైదరాబాద్‌కు ఫార్మా, ఐటీ, డిజిటల్, హెల్త్ పవర్ హౌస్‌గా పేరు ఉందని ఆయన అన్నారు. ఏఐ హెల్త్ కేర్ సమ్మిట్‌ను గత ఏడాది విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు.

# అతనే సత్యవర్ధన్ అని తెలీదు

తొలిరోజు కస్టడీలో పోలీసులు అడిగిన కీలకమైన ప్రశ్నలకు తనకేమీ తెలియదని, గుర్తు లేదని వైసీపీ నేత వల్లభనేని వంశీ సమాధానాలిచ్చారు. సత్యవర్ధన్ తన ఇంటికి వచ్చి రాత్రంతా ఉన్నాడని.. కానీ అతనే సత్యవర్ధన్ అని తనకు తెలియదని చెప్పుకొచ్చారు. రెండున్నర గంటల విచారణలో పోలీసులు వంశీని సుమారు 20 ప్రశ్నలకు పైగా అడిగారని, కొన్ని వీడియోలు చూపి ప్రశ్నించారని తెలిసింది. అన్ని ప్రశ్నలకూ ఆయన దాటవేసే ధోరణిలోనే జవాబిచ్చారు. మూడు రోజుల కస్టడీకి పోలీసులు వల్లభనేని వంశీని మంగళవారం తమ అదుపులోకి తీసుకున్నారు. ఉదయం 11 గంటల సమయంలో జైలు నుంచి వంశీతో పాటు సహ నిందితులు శివరామకృష్ణ ప్రసాద్, లక్ష్మీపతిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వైద్యపరీక్షల అనంతరం మధ్యాహ్నం 12.45 గంటలకు కృష్ణలంక స్టేషన్‌కు తీసుకొచ్చారు. ప్రధాన నిందితుడు వంశీని దర్యాప్తు అధికారి, సెంట్రల్ ఏసీపీ దామోదర్, లక్ష్మీపతిని క్రైమ్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ ప్రసాద్‌ను ట్రాఫిక్ ఏసీపీ వంశీధర్‌గౌడ్ వేర్వేరుగా విచారించారు. లక్ష్మీపతి, శివరామకృష్ణ కూడా సత్యవర్ధన్‌ను ఎక్కడెక్కడికి తీసుకెళ్లారు, ఎక్కడ ఉంచారో చెప్పారు కానీ ఎవరు చేయించారో చెప్పలేదని తెలిసింది. విచారణ అనంతరం నిందితులకు మధ్యాహ్నం 3.25 గంటలకు మళ్లీ వైద్యపరీక్షలు చేయించి, జిల్లా కారాగారంలో అప్పగించారు.

**ప్రధాన ప్రశ్నలు.. వంశీ సమాధానాలు**

ప్రశ్న: సత్యవర్ధన్‌ను ఎందుకు అపహరించారు? కారులో హైదరాబాద్‌లోని మీ ఇంటికి ఎందుకు తీసుకెళ్లారు? విశాఖలో హోటల్, అపార్ట్‌మెంట్‌లో ఎందుకు ఉంచారు?

**వంశీ:** అతణ్ని కిడ్నాప్ చేయలేదు. రాయదుర్గంలోని మా ఇంటికి వచ్చి ఆరోజు రాత్రికి విశ్రాంతి తీసుకున్నాడు. అతను సత్యవర్ధన్ అని నాకు తెలియదు. మర్నాడు మా వాళ్లతో కలిసి కారులో వెళ్లిపోయాడు. ఎక్కడికి వెళ్లాడో తెలీదు. నాకేం సంబంధం లేదు. వారంతట వారే వచ్చిపోయారు.

**కేసును ఉపసంహరించుకునేలా సత్యవర్ధన్‌పై ఎందుకు ఒత్తిడి తెచ్చారు?**

ఇందులో నా ప్రమేయమేమీ లేదు. సత్యవర్ధన్ తనంతట తానే కోర్టులో హాజరై న్యాయాధికారి ఎదుట వాంగ్మూలం ఇచ్చారు.

**12న తాడేపల్లి వెళ్లారు? అక్కడ ఎవరెవరిని కలిశారు? ముఖ్య నేతతో మాట్లాడారా?**

నేను వెళ్లడం వాస్తవమే. కానీ ఎవరినీ కలవలేదు.

**మీరు ఎన్ని ఫోన్లు వాడతారు? అవి ఎక్కడున్నాయి?**

నాకు మూడు ఫోన్లు ఉన్నాయి. వాటిని ఎక్కడ పెట్టానో గుర్తు రావడం లేదు.

**మీపై 16 కేసులు ఉన్నాయి. తెలుసా?**

తెలుసు.

**గన్నవరం తెదేపా కార్యాలయంపై ఎందుకు దాడి చేయించారు?**

ఇందులో నా పాత్ర ఏమీ లేదు. తెదేపా నేత పట్టాభి గన్నవరం వచ్చి హడావుడి చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. అందువల్లే రెండు పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది.

**మీకు ఎన్ని కార్లున్నాయి? వాటి నంబర్లేంటి?**

నాకు ఒక బెంజి, ఒక ఆడిక్యూ7 కారు ఉన్నాయి. రెండింటి రిజిస్ట్రేషన్ నంబర్లూ 0333.

# పదవుల కోసం కాదు.. నిధుల కోసమే

రాష్ట్ర ప్రయోజనాల కోసం బేషరతుగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ కేంద్రానికి మద్దతు ఇస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేశ్ తీవ్రం అభ్యంతరం వ్యక్తం చేశారు. మేం పదవులు అడగలేదు, రాష్ట్రాన్ని కాపాడాలని మాత్రమే కోరామని మంత్రి తెలిపారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు రూ.13 వేల కోట్లు తెచ్చామని, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నామని గుర్తు చేశారు. అలాగే రైల్వే జోన్ తీసుకురావడంతో పాటు పోలవరం, అమరావతికి నిధులు తెచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం ఏపీకి చాలా అవసరమని, అందుకే తాము బేషరతుగా ఎన్డీఏలో చేరామన్నారు. ఐదేళ్లలో మీరు తీసుకురాలేని నిధులు తాము 9 నెలల్లో తెచ్చామని చెప్పారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 6.5 లక్షల కోట్లపెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు జరిగాయ న్నారు. ఇప్పుడు పెట్టుబడులు పెడితే ఉద్యోగాలు వచ్చేసరికి రెండు, మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. ఉద్యోగావకాశాలు కల్పించామని మాత్రమే తాము చెప్పామని, ఉద్యోగాలు ఇచ్చామని తాము ఎక్కడా చెప్పలేదని వివరణ ఇచ్చారు. దళితుల గొంతు నొక్కుతున్నారని వైసీపీ సభ్యులు చేసిన ఆరోపణలకు మంత్రి లోకేశ్ తీవ్రంగా స్పందిస్తూ... దళితులపై దాడులు చేసింది ఎవరో, చంపి డోర్ డెలివరీలు చేసిన వారు ఎవరో ప్రజలందరికీ తెలుసని అన్నారు.

**తెదేపా, వైకాపా సభ్యుల వాగ్వాదం.. శాసన మండలిలో గందరగోళం**

అమరావతి: గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఏపీ శాసన మండలిలో గందరగోళం నెలకొంది. కూటమి సభ్యులు, వైకాపా సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని.. కొత్త ప్రాజెక్టుల వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి లోకేశ్ తెలిపారు. అయితే, 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని ముందే ఎలా చెప్పారని మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ప్రసంగంలో తప్పులు ఉంటే సరిదిద్దాలని.. అలా చేస్తే తప్పేం కాదన్నారు.గవర్నర్ ప్రసంగం ప్రతి ఇవ్వాలని మండలి ఛైర్మన్ మోషేనురాజు కోరగా.. మంత్రి అనిత తీసుకెళ్లి ఇచ్చారు. పెట్టుబడులు పెట్టగానే ఉద్యోగాలు వస్తాయని తాము చెప్పట్లేదని.. పరిశ్రమలు వచ్చిన తర్వాత రెండు, మూడేళ్లలో ఉద్యోగ అవకాశాలు వస్తాయని లోకేశ్ బదులిచ్చారు.

# ఏపీ ఫైబర్ నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య

- మొదటి పేజి తరువాయి

జీఏడీకి బదిలీ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్ కొత్త ఎండీగా ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ఆదిత్యను నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఫైబర్ నెట్ లో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో, కూటమి ప్రభుత్వం వాటిపై దృష్టి సారించింది. అదే సమయంలో... ఫైబర్ నెట్ లో ఛైర్మన్, ఎండీ మధ్య విభేదాల వ్యవహారం కూడా ప్రభుత్వాన్ని అసహనానికి గురిచేసింది. దీనికి సంబంధించిన నివేదిక సీఎం చంద్రబాబు వద్దకు చేరిన కొద్ది సమయంలోనే ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేయడం, ఎండీ పదవి నుంచి దినేశ్ కుమార్ ను తప్పించడం చకచకా జరిగిపోయాయి.

# హైదరాబాద్ వాసులకు తీవ్ర తాగునీటి సంక్షోభం...

హైదరాబాద్ వాసులకు తాగునీటి సమస్య రోజురోజుకీ పెరుగుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా గణాంకాలతో సహా పోస్ట్ పెట్టారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

"కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరం ఇంతంటి తాగునీటి సంక్షోభాన్ని ఎప్పుడూ చూడలేదు. కానీ నేడు, వేసవి ప్రారంభానికి ముందే బోర్లు ఎండిపోతున్నాయి, భూగర్భజలాలు తగ్గిపోతున్నాయి. ప్రజలు నీటి ట్యాంకర్లను కొనుగోలు చేయవలసి వస్తోంది. కాంగ్రెస్ పాలనలో నీటి సంక్షోభం ఏర్పడిందని చరిత్ర చెబుతోంది, ఇప్పుడు ఇది నిరూపితమైంది.

తెలంగాణలో భూగర్భ జల నిల్వలు 2.88 బిలియన్ క్యూబిక్ మీటర్లు తగ్గాయని నివేదికలు పేర్కొంటున్నాయి. ఇది దేశంలోనే అత్యంత దారుణమైన క్షీణతలలో ఒకటి. హైదరాబాద్‌లో 15 శాతం అధిక వర్షపాతం ఉన్నప్పటికీ, భూగర్భజలాలు 1.33 మీటర్లు పడిపోయాయి. కూకట్‌పల్లిలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. అక్కడ భూమికి 25.90 మీటర్ల దిగువకు భూగర్భజలాలు పడిపోయాయి. ఏమి జరుగుతుందో ప్రభుత్వానికి తెలుసా?బీఆర్ఎస్ పార్టీ మిషన్ భగీరథ పైపుల ద్వారా తాగునీటిని అందించింది. అలాగే మిషన్ కాకతీయతో వేలాది సరస్సులను పునరుద్ధరించింది. వేసవిలో కూడా వాటిని నిండుగా ఉంచింది. కానీ కాంగ్రెస్ హయాంలో నీటి వనరులు ఎండిపోతున్నాయి. ప్రభుత్వం పూర్తిగా చర్య తీసుకోలేదు. వారు సరస్సులను నిర్వహించడం, పునరుద్ధరించడంలో విఫలమయ్యారు.హైదరాబాద్‌ను తీవ్రమైన నీటి సంక్షోభం వైపు నెట్టారు. ప్రజలు తాగునీరు, గృహ అవసరాల నీటి కోసం కష్టపడుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం స్వీయ ప్రమోషన్, రాజకీయ ప్రతీకారంతో బిజీగా ఉంది. హైదరాబాద్ ఎండిపోతోంది. కాంగ్రెస్ బాధ్యత నుంచి పారిపోతోంది. ఇది వారి పాలన వైఫల్యానికి నిదర్శనం" అని హరీశ్ రావు తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇస్తే.. మేమే తేలుస్తాం

- మొదటి పేజి తరువాయి

తామే తేలుస్తామని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వద్ద మార్కులు వేయించుకోవడానికి కేంద్ర మంత్రులను, మోడీని తిడుతున్నారని కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ ప్రభుత్వం మెట్రో నిర్మాణం చేస్తే తామెందుకు అడ్డుకుంటామని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి లేనిపోని ఆరోపణలు చేసి స్థాయిని దిగజార్చుకుంటున్నారని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా కృష్ణా జలాల తరలింపును అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

**కేసు సీబీఐకి ఇవ్వండి.. నిగ్గు తేలుస్తాం**

అధికారంలోకి రాకముందు పలు అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చాక మాట మార్చారని కిషన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ నేతలు, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారని అన్నారు. సినిమా నటులు, జడ్జీలు, మీడియా ప్రముఖుల ఫోన్లు కూడా వదిలి పెట్టలేదని అన్నారు. కేసును సీబీఐకి అప్పగిస్తే.. నిజాలు నిగ్గు తేలుస్తామని మాట్లాడారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ముగిసిన ప్రచారం.. రేపు పోలింగ్

- మొదటి పేజి తరువాయి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి ఇవాళ ( ఫిబ్రవరి 25 ) సాయంత్రం 4 గంటలకు గడువు ముగిసింది. దీంతో ఆయా జిల్లాల్లో మద్యం షాపులు మూతపడ్డాయి. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్న ఈ పోలింగ్ కి ఇప్పటికే అని ఏర్పాట్లు పూర్తి చేశారు అధికారులు.

**నాలుగు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ కేంద్రాలు:**

పట్టభద్రుల, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నాలుగు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 680 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది ఎన్నికల సంఘం.

93 కామన్ పోలింగ్ స్టేషన్లు( టీచర్స్ అండ్ గ్రాడ్యుయేట్స్ ),
406 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 181 టీచర్స్ పోలింగ్ స్టేషన్లు,
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 210 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు
జగిత్యాల జిల్లాలో పోలింగ్ కేంద్రాలు: 51
కరీంనగర్ జిల్లాలో : 85
రాజన్న సిరిసిల్ల : 28
పెద్దపల్లి : 36
హనుమకొండ, సిద్ధిపేట, భూపాలపల్లి జిల్లాలో మరో 10 కేంద్రాలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు: 65**

జగిత్యాల జిల్లాలో: 20
పెద్దపల్లి జిల్లాలో: 14
కరీంనగర్ : 18
రాజన్న సిరిసిల్ల -13
హనుమకొండ, సిద్ధిపేట, భూపాలపల్లి జిల్లాలో మరో 9 కేంద్రాలు

# మార్చి 1న లక్ష రేషన్ కార్డులు.. ఒక్క రోజే భారీ మొత్తంలో పంపిణీకి ఏర్పాట్లు

- మొదటి పేజి తరువాయి

మార్చి 8న అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉండగా.. 2.81 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కార్డుల జారీ ప్రక్రియపై కసరత్తు చేస్తోంది. సుమారు 6 లక్షల వరకు కొత్త కార్డులు జారీ అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతున్నది. ఇదిలా ఉండగా జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాల్లో 16,900 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. కొత్తగా రంగారెడ్డి జిల్లాలో 24 వేలు, వికారాబాద్ జిల్లాలో 22 వేలు, నాగర్‌కర్నూల్‌లో 15 వేలు, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 13 వేల చొప్పున, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి, వనపర్తి జిల్లాల్లో 6 వేల చొప్పున, హైదరాబాద్‌లో 285 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు.

# జగన్ వైఖరి నచ్చకే విజయసాయిరెడ్డి వెళ్లిపోయారు

వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చిన జగన్ అసెంబ్లీకి వచ్చి మూసుకుని కూర్చోవాలని అన్నారు. ప్రజల తీర్పును స్వాగతించకుండా జగన్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని చెప్పారు. ప్రజల సమస్యలను గాలికొదిలేసి ప్రతిపక్ష హోదా కోసం ఆరాటపడుతున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు సీనియర్ నాయకుడని... చంద్రబాబుకు జగన్ సమకాలికుడు కాదనే విషయాన్ని ఆయన గ్రహించాలని హితవు పలికారు. జగన్ వైఖరి నచ్చకపోవడం వల్లే విజయసాయిరెడ్డి వైసీపీ నుంచి వెళ్లిపోయారని చెప్పారు. చాలా మంది నేతలు వైసీపీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేవలం అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకే జగన్ నిన్న అసెంబ్లీకి వచ్చారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలో పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీలు మద్దతు ప్రకటించాలని కోరారు. తొలి ప్రాధాన్యత ఓటుతోనే రఘువర్మను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఉపాధ్యాయుల పట్ల గత వైసీపీ ప్రభుత్వం దారుణంగా వ్యవహ రించిందని... మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులను పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానిదే అని మండిపడ్డారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించండి



సీకే న్యూస్ వేములపల్లి ఫిబ్రవరి25:వేములపల్లి మండలంలోని పలు గ్రామాలలోని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెదమాం భరత్ ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధ్యాయులను కలిసి తాపస్ ఉపాధ్యాయ సంఘం బలపరిచిన బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డికీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పెదమాం భరత్,జిల్లా నాయకులు చిర్ర సాంబమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సడలింపు ద్వారా ప్రతి ఉపాధ్యాయులకు 25 వేల నుండి 40 వేల వరకు టాక్స్ మినహాయింపు దక్కింది అని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఒక్క డిఏ కూడా పెండింగ్ లేదు అని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ డిఏ లు ఇప్పటివరకు ఆరు వరకు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సిపిఎస్ రద్దు అని చెప్పి ఇప్పుడు తప్పించుకొని తిరుగుతుందని రాష్ట్రంలో ప్రజా సమస్యల మీద కొట్లాడే పార్టీ బిజెపి మాత్రమే అని ఇంతకుముందు ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వేనాడు ఉపాధ్యాయ మండల్ %శ్రీ%లో ప్రశ్నించింది లేదని ఇలాంటివారిని ఓటు వేసిన ఫలితం ఉండదని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలంటే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసే గెలిపించవలసినదిగా వారు కోరారు,ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు కర్ర దామోదర్ రెడ్డి,జవ్వాజి సత్యనారాయణ, పెదమాం ప్రసాద్,బోగారి శ్రీను, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి గ్రంథాలయమున కు ప్రముఖ దాతలు రెండు కూలర్ల వితరణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 25, భద్రాచలం తాతగుడి సెంటర్లో ఉన్న శాఖా గ్రంథాలయం నకు భద్రాద్రి ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ ఐటీసీ కాంట్రాక్టర్ మరియు హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు గ్రిన్ భద్రాద్రి వారు విద్యార్థులు , స్థానికులు లైబ్రరీ లో ప్రశాంతంగా గ్రంథ పఠన చేయుటకు మరియు వేసవి నీ ద్రుష్టి లో ఉంచుకొని చల్లదనం కోసం రెండు కూలర్స్ చెరో ఒకటి వితరణ చేయటం జరిగినది. ఈ సందర్భ%శీ%గా గ్రంథ పాలకులు జాని మాట్లాడుతూ గ్రంథాలయం నకు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివి అడిగిన వెంటనే స్పందించిన పాకల దుర్గాప్రసాద్ కి గోళ్ల భూపతి రావు కి ధన్యవాదాలు తెలిపారు. వీరు చేస్తున్నా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని భద్రాద్రి వాసుల తరుపున విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో దాతలు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ తనవంతుగా సేవా కార్యక్రమాలు చేయటం లో వున్న ఆనందం మరే ఇతర వాటిలో ఉండదని, పేదలను అనారోగ్యాలను మరియు నిరాశ్రయులను ఆదరించటం మా భాద్యతగా నిర్వ హిస్తున్నామని భవిష్యత్తు లో ఇంకా ఈ గ్రంథాలయానికి కా వలసిన సహయ సహకారాలు అందిస్తామని తెలియచేశారు. ఈ సమావేశానికి కృష్ణార్జున రావు, భూషణ్ రావు,కడాలి నాగరాజు, నాగేంద్ర ప్రసాద్, బిర్రు సుధాకర్( దుర్గా స్వీట్స్), విజయ గోపాల్ మరియు పుర ప్రముఖులు విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత.

డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సౌజన్యంతో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజుఫిబ్రవరి 25. అరూరు గ్రామంలో అనారోగ్య కారణాల వల్ల వేముల చిన్న నరసింహా మరియు పోలపాక ఎటయ్య మరణించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు వేముల చిన్న నరసింహ కు5000 ఐదు వేల రూపాయలు ,పోలపాక ఎటయ్య కు 5000 ఐదు వేయిలు ఆర్థిక సహాయాన్ని %ణజజ% ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖా అధ్యక్షులు బుర్ర నరసింహ 2000 రెండు వేయిలు , కసిరబోయిన లింగయ్య 3000 ముదు వేయిలు వేముల చిన్న నరసింహ కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్ , దమెర అంజయ్య ,రేఖ మచ్చగిరి,పోలపాక నరసింహ , బుర్ర శీను,రెబస్ సత్తయ్య , మర్రి ముత్యాలు,పోలపాచ చెమయ్య,పోలపాక చంద్రయ్య, కసిరబోయిన నరసింహ ,వేముల నరసింహ , వేముల ఎటయ్య, కసిరబోయిన మచ్చగిరి ,చిలకమరి శ్రీనివాస్ చారి, వేముల రమేష్, ,మాటురి మెగులయ ,రెబస్ నరేష్, ఐలపాక స్వామి,,జినుకల మల్లేష్ , %వీస% షరిప్, వేముల శ్రీ రాములు, పులగళ్ళ స్వామి, పందిరి సంపత్, శివరాత్రి సంపత్ ఆకుల మచ్చగిరి,బోలుగుల రాజు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 25, వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారానే మంచి పర్యావరణం, ఆరోగ్యం మరియు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి పాఠశాల అసెంబ్లీ లో పాల్గొని విద్యార్థులతో పాటుగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల లో అసంబ్లీ చేయు విధానాన్ని కొనియాడారు. వేస్ట్ మేనేజ్మెంట్ అనేది పర్యావరణం మరియు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని అన్నారు. వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించకపోతే ఆరోగ్యం, పర్యావరణం పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. వ్యర్థాలను సేకరించడం, శుద్ధి చేయడం, పారవేయడం వంటి క్రమబద్ధమైన ప్రక్రియను వేస్ట్ మేనేజ్మెంట్ అంటారని తెలిపారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ప్రక్రియలను సృష్టించడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలు కూడా పెంపొందించవచ్చు అని తెలిపారు. వంటశాలలోని వ్యర్థాల నుండి కంపోస్ట్ పిట్ ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేయవచ్చని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అందరూ పాఠశాలలో వ్యర్థాలను సరైన పద్ధతుల్లో నిర్వహించి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. కంపోస్ట్ పిట్ లను ఉపయోగించడం వలన పర్యావరణానికి, మొక్కల పెరుగుదలకు, నేల సారవంతానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అన్నారు. అదేవిధంగా మట్టి ద్వారా ఇటుకల తయారీ ప్రాధాన్యత మరియు తయారీ గురించి విద్యార్థులకు కలెక్టర్ వివరించారు. పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు మరియు కూరగాయ మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మంగళవారం జన్మదినం జరుపుకుంటున్న పిల్లలకు పుస్తకాలు మరియు పెన్నులను బహుకరించారు. రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి చేపట్టవలసిన పనులకు సంబంధించి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్శనలో కలెక్టర్ వెంట పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి, పాఠశాల మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి......!

● విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నర్సిరెడ్డిని గెలిపించాలి....!
● ఎమ్మెల్సీగా ఆరు సంవత్సరాల పాటు ఉపాధ్యాయ గొంతుకగా నిలిచిన నర్సిరెడ్డి......
● టీఎస్ యుటిఎఫ్ టిపిటిఎఫ్ తో పాటు ఉద్యమ సంఘాల మద్దతుతో నర్సిరెడ్డి గెలుపు ఖాయం....
● పాత్రికేయుల సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు టి పి టి ఎఫ్ మాజీ నాయకులు రామాచారి..

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 25,ఈనెల 27 తారీఖున జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో టిపిటిఎఫ్ ఇతర ఉద్యమ సంఘాలు బలపరుస్తున్న టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ అభ్యర్థి అలుగుబెల్లి నర్సి రెడ్డి సీరియల్ నెంబర్ 4పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి విద్యారంగ పరిరక్షణతో పాటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు టి పి టి ఎఫ్ మాజీ నాయకులు రామాచారి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం స్థానిక టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులు ఎస్ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో యుటిఎఫ్ కార్యదర్శి బి రాజు మాట్లాడుతూ 20 19 మార్చి 22న జరిగిన ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారని గెలిచిన నాటినుండి ఉపాధ్యాయుల మధ్యనే ఉంటూ విద్యారంగ పరిరక్షణతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి పోరాట నిర్వహించి విజయాలు సాధించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ప్రకటించిన 7.5 పి ఆర్ సి ని వ్యతిరేకిస్తూ 30% ఫిట్మెంట్లతో పిఆర్సి ని అమలు చేయాలని కోరుతూ శాసనమండలిలో గొంతెత్తటమే కాకుండా ఇందిరాపార్క్ వద్ద నర్సిరెడ్డి నిరాహార దీక్ష సైతం చేశారని



అన్నారు. పి ఆర్ సి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఇవ్వాలని పోరాటం చేసిన ఏకైక వ్యక్తి నర్సిరెడ్డి అని స్పష్టం చేశారు. జూనియర్ డిగ్రీ కళాశాల కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమ బద్ధీకరణలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి మరువలేని రాజు అన్నారు. ఉపాధ్యాయ ప్రమోషన్లు బదిలీలకు టెట్ సమస్య ప్రధాన అడ్డంకిగా ఉన్న సమయంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఢిల్లీకి వెళ్లి యుసిటీ చైర్మన్ అదేవిధంగా సెక్రటరీ తో మాట్లాడి సమస్యను పరిష్కరించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం నల్లగొండ నుండి ప్రగతి భవనం వరకు పాదయాత్ర చేసి ఉపాధ్యాయ సమస్యలపై శాసనసభలో చర్చ జరిగేలా కృషి చేశారని అన్నారు. ఉపాధ్యాయులందరూ ఒక తాటిపై కొచ్చి ప్రశ్నించే గొంతుక ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని రాజు కోరారు. నర్సిరెడ్డి గెలుపు అనంతరం ప్రధానంగా 2004 నుండి ఉద్యోగాలలోకి వచ్చిన ఉపాధ్యాయ అధ్యాపకులకు ఉద్యోగస్తులకు సిపిఎస్ రద్దు చేపించి ఓపిఎస్ అమలుకి పోరాటాలు నిర్వహిస్తారని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల పోస్టుల భర్తీతోపాటు డైట్ లెక్చర్లు జూనియర్ లెక్చరర్ పోస్టులలో ప్రమోషన్లకు కృషి చేస్తారని తెలిపారు. ఐదు రకాల గురుకులాల సమయ మార్పిడి హెల్త్ కార్డులు డిప్యూటీ వార్డుల పోస్టుల మంజూరు తదితర సమస్యల పరిష్కారాని కి నర్సిరెడ్డి పోరాటాలు నిర్వహిస్తారని అన్నారు.

**విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నర్సిరెడ్డి నీ గెలిపించాలి......!**

విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం మండలి లోపల ప్రశ్నించే గొంతుక ప్రజాక్షేత్రం లో పోరాడే ఉద్యమ దీపిక అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలిపించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు రామాచారి కోరారు. నర్సిరెడ్డి పదవీకాలంలో ఆరు సంవత్సరాల పాటు అనేక ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారంతోపాటు విద్యారంగ పరిరక్షణకు కృషి చేశారని అన్నారు. ఆరు సంవత్సరాల కాలంలో తనకొచ్చిన నిధుల ఖర్చు వివరాలను డాక్యుమెంట్ రూపంలో బహిర్గతపరిచిన ఏకైక ప్రజాప్రతినిధి నర్సిరెడ్డి అని రామాచారి తెలిపారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు రెండుసార్ల జీతం పెంపు మూడు సార్ల బదిలీలు ఎండాకాలం జీతంతో పాటు ఆటో రెన్యువల్ ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధించడంలో నర్సిరెడ్డి కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ఇతర ఉపాధ్యాయ సంఘాలతో కలుపుకొని ముఖ్యమంత్రితో చర్చించి ప్రమోషన్లు బదిలీల ప్రక్రియను నర్సిరెడ్డి వేగవంతం చేశారని గుర్తు చేశారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పండిట్ పీఈటీ పోస్టుల అప్గ్రేడేషన్ సి ఆర్ టి లకు మినిమం బేసిక్ తదితల సమస్య పరిష్కారం కోసం నర్సిరెడ్డి కృషి చేస్తారని హామీ ఇచ్చారు ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పిఎఫ్ అమలు హెల్త్ స్కీమ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎక్స్గ్రేషియా వంటి సమస్య పరిష్కారం కోసం నర్సిరెడ్డి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో సీరియల్ నెంబర్ 4 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని రామాచారి కోరగా ఈ పత్రికల సమావేశంలో టీఎస్ ఈటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి మురళీమోహన్ ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యుటిఎఫ్ మండల అధ్యక్షులు కొమర శ్రీనివాస్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ఘనంగా బంధు శారద 4వ వర్ధంతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 25,ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు సతీమణి బంధు శారద నాలుగవ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.
స్థానిక ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా బందు శారద చిత్రపటానికి అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు .జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవీఎస్ఎస్ నారాయణ. డివిజన్ ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ . డి కృష్ణమూర్తి ఆంజనేయ శాస్త్రి .ఎస్ రాజబాబు . సుబ్బయ్య చౌదరి. వి రాంబాబు. పంపన సత్యనారాయణ .పరిటాల సుబ్బారావు. నాళం సత్యనారాయణ .దుర్గాప్రసాద్ తదితరులు పూలదండలు వేసి పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. అత్యధిక సంఖ్యలో హాజరైన పెన్షనర్స్ నాయకులు గొర్స మురళీకృష్ణ.బి రాజు చుక్క రాంబాబు. వీరభద్రరావు. అక్కయ్య తదితరులు పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సరోజినీ వృద్ధాశ్రమంలో శారద నాలుగవ వర్ధంతి సందర్భంగా 150 మంది వృద్ధులకు. వికలాంగులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శారద భర్త బంధు వెంకటేశ్వరరావు. కుమారుడు బంధు కిరణ్ కుమార్ కోడలు అనిత తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి విస్తృత పర్యటన



పలు కుటుంబాలకు పరామర్శ, నూతన జంటలకు ఆశీర్వాదం

సి కె న్యూస్ ప్రతినిధి:కల్లూరు/ తల్లాడ/ వేంసూరు/ సత్తుపల్లి: ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రా%శీ% రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గంలో మంగళవారం విస్తృతంగా పర్యటి%శీ%చారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి..తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో ఐలూరి వెంకట కోటారెడ్డి మరదలు చనిపోగా.. ఆ కుటుంబాన్ని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ%రెడ్డి పరామర్శించారు. కల్లూరు మండలం



తెలగారం గ్రామంలో కస్తాల రాధాకృష్ణమూర్తి ఇటీవల చనిపోగా..వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటప్పా రెడ్డి కుమార్తె వివాహం ఇటీవల జరగ్గా.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామంలో దేవరప్పు సత్యనారాయణ కుమారుడి వివాహం ఇటీవల జరగ్గా.. నూతన జంటను



దీవించారు. ఆ తర్వాత కందుకూరు గ్రామంలో.. 11 కుటుంబాల వారిని పరామర్శించారు. సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో.. రెండు కుటుంబాలను పరామర్శించారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని అవయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో..: కల్లూరు షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ కాస్తాల నరేంద్ర, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, దొడ్డా అమ్ములు, కాటేపల్లి కిరణ్, మానస నాని, ఉడతనేని మధుబాబు, జనార్ధన్, దొడ్డ అశోక్, మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,** ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్ల పై సంబంధిత అధికారుల తో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను మొత్తం 2022 మంది ఓటర్లు కాగా అందులో పురుషులు 1068 మంది మహిళలు 954 మంది ఉన్నారని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ 100% తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. 23 మండలాలకు గాను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. రేపు కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల నందు ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి సామాగ్రిని తీసుకొని అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు మరియు పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ లైట్లు మరియు ఫ్యాన్లు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలోకి ఓటర్లను ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్ ద్వారా నిశితంగా పరిశీలించిన తర్వాతనే లోపలికి అనుమతించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం అత్యవసర వైద్య సహాయం అందించేందుకుగాను అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం అధికారులు పోలింగ్ సామాగ్రిని నిర్దేశిత పద్ధతి ప్రకారమే ప్యాకింగ్ చేసి నేరుగా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు చేరవేయాలి అన్నారు. నల్గొండ రిసెప్షన్ సెంటర్లో ఎవరికైతే డ్యూటీ వేసిన అధికారులు 27వ తారీకు ఉదయమే అక్కడికి చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు ఎవరిని అనుమతించరాదని, అంటే ఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించటం.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎలక్షన్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి అధికారి సుశీల్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి పర్వదినాన పరమశివుని భక్తులకు శుభవార్త

- రామేశ్వరంలో మద్యం మాంసం గుట్కా విక్రయాలకు "హైకోర్టు సీరియస్"
- పవిత్ర స్థలంలో వీటిని విక్రయించరాదు అంటూ హైకోర్టు ఆర్డర్ జారీ
- హైకోర్టు ఉత్తర్వులతో ఆనందం వ్యక్తం చేసిన రాయికల్ మోహన్ రెడ్డి
- పోలీసు,ఎక్సైజ్ శాఖలకు ఉత్తర్వులు జారీ





HON'BLE SRI JUSTICE NAGESH BHEEMAPAKA

WRIT PETITION No.5461 of 2025

ORDER:

The petitioner is the resident of Raikal village, Farooqnagar mandal, Ranga Reddy District. It is his case that the 4th respondent-Sri Ramalingeshwara Swamy Temple, Jogammaguda Rameshwaram village, Raikal, Farooknagar mandal, Ranga Reddy District is a famous temple in the District of Ranga Reddy and Mahabubnagar, and the temple comes under the Endowments Department. It is stated that the temple is in an extent of 75 acres of land in Survey No.33, 36, 37, and 38 of Jogammaguda village. It is his grievance that in the temple premises, respondents 8 to 13 are creating nuisance by selling alcoholic beverages, toddy, liquor and meat in the temple land thereby the sanctity of the temple is being compromised. Petitioner and others gave a representation to 6th respondent-Commissioner, Excise and Prohibition Department, Hyderabad, but no action was forthcoming.

2. Heard Mr. D. Sudarshan Reddy, learned counsel for the petitioner, and learned Government Pleader for Endowments. Perused the record.

3. Learned Government Pleader places on record the instructions received from Assistant Commissioner, Endowments Department, Ranga Reddy, wherein it is stated at paragraph 6 as follows:

"6. It is submitted that the respondent No.4, immediately after getting information the alleged sale of Toddy/liquor, gutkha, have given notices to all the temporary shops which are abutting the subject

2

temple endowed properties on date 02.02.2025, and also given a written complaint dt. 11.02.2025, to the sub-inspector, Excise Department, Farooqnagar Mandal, Ranga Reddy District and also to the circle inspector, Excise Department, Farooqnagar mandal, Ranga Reddy District."

4. Taking on record the written instructions of the Assistant Commissioner, Endowments Department that notices have been given to all the shops abutting the temple premises, the writ petition is disposed of with a direction to the 6th respondent-Commissioner, Excise and Prohibition, and 7th respondent-Circle Inspector, Excise and Prohibition, to take appropriate action forthwith on receiving any such information of alleged sale of toddy/liquor in the temple premises. No costs. Miscellaneous petitions pending, if any, shall stand closed.

NAGESH BHEEMAPAKA, J

Date:24.02.2025
Note: Issue C.C. today
B/o hk

**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 25:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ లోని పవిత్రమైన రామేశ్వరం దేవాలయ పరిసరాలలో భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే విధంగా మద్యం మాంసం గుట్కా విక్రయాలు తదితర అసాంఘిక కార్యకలాపాలు చేపడుతున్న వారిపట్ల హైకోర్టు కొరడా జలిపించింది. రామలింగేశ్వర దేవాలయం జాతర సందర్భంగా శివరాత్రి తదితర వేడుకలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో కొంతమంది అసాంఘిక కార్యకలాపాలతో మద్యం మాంసం గుట్కా తదితర నిషేధిత పదార్థాలను విక్రయిస్తున్నారని రాయికల్ గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి తదితరులు హైకోర్టును ఆశ్రయించారు. రెడ్ పిటిషన్ నెంబర్ 5461/2025 ద్వారా హైకోర్టును ఆశ్రయించడంతో న్యాయమూర్తి నాగేష్ భీమపాక మంగళవారం ఉత్తర్వులను విడుదల చేశారు.

సంబంధిత ఎక్సైజ్ పోలీసు శాఖలు వెంటనే చర్యలు తీసుకోవాలని రామేశ్వరం దేవాలయ పరిధిలోని దేవదాయ శాఖకు సంబంధించిన ఎండోమెంట్ స్థలాలు సర్వేనెంబర్లు 33, 36, 37, 38లలో 75 ఎకరాలలో స్థలం విస్తరించి ఉందని ఇక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టకుండా ఆర్ సత్తయ్య, ఆశన్న గౌడ్, అంతయ్య, సేవ్య, శంకర్ నాయక్, రాములు తదితరులకు కూడా ఇందులో వీరికి సంబంధించి కూడా ఉత్తర్వులలో ఆదేశాలు ఇస్తూ పేర్కొన్నారు. మహాశివరాత్రి కి ముందు రోజు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో పిటిషనర్ రాయికల్ మోహన్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టకుండా హైకోర్టు ఉత్తర్వులను అందరూ పాటించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## స్వర్ణం రజిత పథకాలు సాధించిన సెయింట్ జోసెఫ్ హైస్కూల్.



- జిల్లాస్థాయి రెజ్లింగ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు.
- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 25,**చుంచుపల్లి మండలం ధన్ బాద్ గ్రామ పంచాయతీ లో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 7వ తరగతి చదువుతున్న వి హర్షవర్ధన్ అబ్దుల్ అయాన్ ఈనెల 21న త్రీ ఇంక్లైన్ స్పోర్ట్స్ గ్రౌండ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా రెజ్లింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో మాస్టర్ వి హర్షవర్ధన్ 36 కేజీ విభాగంలో స్వర్ణం, మాస్టర్ అబ్దుల్ అయాన్ 36 కేజీ విభాగంలో రజిత పథకం సాధించాడు. 3వ తరగతి చదువుతున్న సిహెచ్ జైదీప్ ఈనెల 23న ఎంపవర్మెంట్ సెంటర్, హనుమాన్ బస్తీ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి రాష్ట్ర తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఇన్విటేషన్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో మాస్టర్ సిహెచ్ జయదీప్ కాటా ఈవెంట్ లో( 8 సంవత్సల గ్రూప్) స్వర్ణం సాధించాడు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వీరిముగ్గురిని అభినందించారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

## ప్రభుత్వ నిబంధనలను బేకాతర్ చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యాసంస్థలు.

**అనధికారికంగా వసతి గృహాల ఏర్పాటు, అడ్మిషన్ ల కోసం కరపత్రాలు, బ్యానర్లు,యాడ్స్ తో ప్రచారం.**

**అధికారులు మొద్దు నిద్ర వీడి ప్రభుత్వ విద్యా బలోపితం కై కృషి చేయాలి.**

**పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 25,**విద్యా సంవత్సరం ముగించకుండానే రాష్ట్రం లో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధన లు ఉల్లంఘిస్తూ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించారని, నిబంధనలకు విరుద్ధంగా కరపత్రాలు బ్యానర్లు యాడ్స్ తో యదేచ్ఛగా ప్రచారాలు కొనసాగిస్తూ విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారికంగా వసతి గృహాలను ఏర్పాటు చేసుకొని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసగిస్తూ లక్షల్లో ఫీజులు దండుకుంటున్నా నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టింపు లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లకు వినతి పత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాష్ట్రంలో ఏ ఒక్క కళాశాలను ప్రైవేట్ యాజమాన్యాలు నిర్వహించడం లేదని కనీసం విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను సైతం కల్పించడం లేదని వారు ప్రశ్నించారు. అధ్యాపకుల నియామకంలో కనీసం నాణ్యతను అర్హతలను పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక అవకతవకల మధ్య కళాశాలలను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం మొద్దు నిద్రలో ఉన్నారని మ్మెద్దు నిద్రను వీడి ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుసరించే విధానాల మూలంగా ప్రభుత్వ విద్యా ప్రమాదంలో పడిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ జిల్లా నాయకులు మునిగెల శివ ప్రశాంత్, పార్థసారథి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహాసభ నూతన సంవత్సర డైరీ అందజేత

**షాద్ నగర్ ఏసిపి సిహెచ్ రంగస్వామి గారికి అందజేస్తున్న తెలంగాణ బీసీ మహాసభరాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్**

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్**

**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 25**షాద్ నగర్ ఏసిపి సిహెచ్ రంగస్వామి గారికి తెలంగాణ బీసీ మహాసభ నూతన సంవత్సర డైరీ ని అందజేస్తున్న బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్, బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కటికే కృష్ణ జి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ పరువు తీసిన లిక్కర్ రాణి కవిత....

- అవినీతి పై సమరం మోగించిన కేజ్రీవాల్ ఓటమికి కారణం కవితే...
- మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 25,**మహబూబాబాద్ పర్యటనలో ఎమ్మెల్సీ కవిత రైతుల పై కపట ప్రేమ చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు. పది ఏళ్ల అధికారంలో ఉన్నపుడు మిర్చి రైతులు గుర్తుకు రాలేదు, ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులకు సంకెళ్ళు వేసి జైలు కు పంపిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని ధ్వజమెత్తారు. పది ఏళ్ళలో మిర్చి కి 25,000 వేల మద్దతు ధర ఎందుకు కల్పించలేక పోయారు...? నేడు వచ్చి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీద వ్యక్తిగత కక్ష సాధింపు సరైనది కాదు... రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కేసీఆర్ కుటుంబం ఆరోపణలు చేస్తున్నది.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు అని తెలిపారు. వరదలు వచ్చినప్పుడు బిఆర్ఎస్ నాయకులు తిరిగినం అని చెప్తున్నారు సిగ్గు చేటు. ప్రతి నష్ట పోయిన కుటుంబాల కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉన్నది, ప్రతి కుటుంబానికి ఎవరైతే నష్టపోయిల్లో అందరికీ కూడ నష్టపరిహారం ఇచ్చింది. నేడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కరూ కూడా కనిపించలేదు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కవిత లిక్కర్ స్కామ్ లో తెలంగాణ పరువును బజారున పడేసిన ఎమ్మెల్సీ కవిత నేడు రేవంత్ రెడ్డి పై వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు. కేవలం అవినీతిపై పోరాటం చేసిన క్రేజీవాల్ తో సన్నిహితంగా ఉండి అయేనే రాజకీయాన్నె మనుగడకు ప్రశనర్ధకం గా మారింది నేడు డిపాజిట్ కూడా గల్లంతు అయ్యింది డిల్లీలో అంటే కేవలం కవిత చేపట్టే.క్రేజీవాల్ అవినీతి మీద పోరాటం చేసిండు ఆయనని కూడా లిక్కర్ స్కాంకు అనువయించి ఆరోపణలు ఎదుర్కోవడానికి కారణం కూడా కవితే,అలాంటి మచ్చలేని నాయకుడ్ని కనుమరుగు చేసిన ఘనత కవితకే దక్కుతుంది. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది తల్లి శ్రీమతి సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ,మేము ఎంపీలు అందరం కలిసి పోరాటం చేసిన తెలంగాణలో నువ్వు,మీ నాయన కెసిఆర్ మీ అన్న కేటీఆర్ మీ బావ హరీష్ రావు పదవులు అనుభవించారంటే అది కాంగ్రెస్ పార్టీ భిక్షే అని మర్చిపోవద్దు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం చూస్తే విఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ఒక్కటే అని అర్థమవుతున్నది. పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పరోక్షంగా బిజెపికి కూడా బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన సంగతి తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. మరోసారి కూడా రుజువు అయింది ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం పరోక్షంగా బిజెపికి మద్దతిస్తున్నట్లు కూడా స్పష్టమవుతున్నది. తెలంగాణలో బిజెపి పార్టీకి బీఆర్ఎస్ పార్టీకి స్థానం లేదు ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అంతా అవినీతే జరిగింది,లక్షల కోట్లు కుంభకోణం చేసి దోచుకున్న సంగతి ప్రజలకు తెలుసు ఖబర్దార్ కవిత ఇలాంటి మాటలు మాట్లాడితే సరైనది కాదు అని ఎంపీ పొరికా బలరాం నాయక్ తీవ్రంగా మండిపడ్డారు.

## జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం.

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 25,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు సమావేశం మందిరం లో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశంను జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసుల పురోగతి పై వివిధ పోలీస్ అధికారులతో పోలీస్ స్టేషన్ ల వారీగా అడిగి తగిన సలహాలు ఇచ్చారు. వారంట్ పెండింగ్ లో ఉన్న కేసులను త్వరతగతిగా అమలు పరచాలని నిందితులు దొరకని వారికి సంబంధించిన జామిన్ దార్లకు నోటీసులు ఇచ్చి కోర్టుకు పిలిపించాలని సూచించారు. కేసులలో సాక్ష్యం షెడ్యూల్ ఇచ్చిన కేసులలో కేసు ప్రాపర్టీని షెడ్యూల్ ప్రారంభించక ముందే కోర్టులో నమోదు /డిపాజిట్ చేయవలసి ఉంటుందని, రిపోర్టు వచ్చిన తదుపరి మాత్రమే అటు రిపోర్టుతో పాటు ఛార్జిషీట్ లు దాఖలు చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు స్టేషన్ల వారీగా చార్షీట్లు నెలలో మొదటి వారం నుండి దాఖలు చేయాలని ఆఖరి వారంలో దాఖలు చేస్తే అదే నెలలో వెరిఫికేషన్ కు సమయం సరిపోదని తెలిపారు.ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కోర్టులో కట్టుబడి కట్టే అకౌంట్ ఆఫీసర్ రూము, చాంబర్, నూతన కోర్టులను వారంలో పూర్తి చేయాలని, మణుగూరు కోర్టు రేనివేషన్,కోర్టు కాంపౌండ్, రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 8న జరగనున్న జాతీయ లోకాదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించుటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, న్యాయ మూర్తులు బత్తుల రామారావు, ఏ.సుచరిత, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ కొత్తగూడెం డిఎస్పి ఎండి. అబ్దుల్ రెహమాన్ ఇల్లందు మణుగూరు డిఎస్పీలు జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, భద్రాచలం,ఇల్లందు జైలు సూపరింటెండెంట్ లు,, ఎస్సైలు కలెక్టర్ ఆఫీస్ సూపరింటెండెంట్ (తాసిల్దార్) శ్రీనివాస్,ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు పిసిలు, నోడల్ ఆఫీసర్ జి. ప్రవీణ్ కుమార్ లైజాన్ ఆఫీసర్లు వీరబాబు అబ్దుల్ ఘని తదితరులు హాజరయ్యారు.ం

## వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీటు సాధించిన డాక్టర్ నందిని



**పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం ఫిబ్రవరి 25 సి కె న్యూస్:** పెద్దపంజాణి మండలం రాయలపేట పీహెచ్సీలో ఎంబిబిఎస్ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పలమనేర్ కు చెందిన నందిని నీట్ ఎగ్జామ్ లో గైనకాలజీ డాక్టర్ గా చదవడానికి అనంతపూర్ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది ఈ సందర్భంగా ఆమెను గంగవరం పీహెచ్సీ కి చెందిన డాక్టర్ జే శ్రీనివాసులు సహచర గంగవరం వైద్య సిబ్బంది ఆమెను ప్రశంసించారు కోవిడ్ సమయంలో ఆమె చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకుని సీటు సాధించినందుకు ఆమెను అభినందించారు

ఈ కార్యక్రమంలో గంగవరం పీహెచ్సీ డాక్టర్ జె శ్రీనివాసులు డాక్టర్ లహరి సూపర్వైజర్ జ్యోతిశ్వర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఫంక్షనల్ లెటరసీ న్యూమరికల్ లెటరసీ పై బోధన



**సి కె న్యూస్ ఫిబ్రవరి 25 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటైన డాక్టర్ అబ్దుల్ కలాం టీచింగ్ లెర్నింగ్ సెంటర్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, మాధ్యమిక విద్యార్థులకు ఫంక్షనల్ లిటరసీ, న్యూమరికల్ లిటరసీ అంశం పైన గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలో చేస్తున్న బోధన, అభ్యసన , తెలుగు , ఆంగ్ల భాషా పటనోత్సవం , తెలుగు , ఆంగ్ల భాష లికితోత్సవం.గణితోత్సవం ప్రతిభాపాటవ పోటీలు , కాంప్లెక్స్ సహాయ కార్యదర్శి రవీందర్ రెడ్డి సమన్వయకర్తగా నిర్వహించారు.ప్రారంభ సమావేశంలో ప్రధాన వక్తగా కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రియాత్మక సంఖ్య , అక్షరాస్యతల ప్రాముఖ్యత చాలా ఉంటుంది.రోజువారి పరిస్థితులను అర్థం చేసుకునేందుకు, చదవడం, రాయడం సమర్థవంతంగా మన ఆలోచనలను తెలియచెప్పే సామర్థ్యం సూచిస్తుంది.పాఠశాలలో విద్యార్థులు క్రియాత్మక సంఖ్యాత్మక అక్షరాస్యతను మెరుగుపరుచుకునేందుకు వినూత్న వ్యూహాలతో అభ్యసన వాతావరణాన్ని రూపొందించాలని అన్నారు .విద్యార్థుల పోటీల శిబిరం నిర్వహించే తీరు పరిశీలించేందుకు ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ ధన్ తనిఖీ చేసి విద్యార్థులకు , ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రతిభా,పాటవ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.తెలుగు ఉత్సవంలో కార్తిక బీసీ కాలనీ ముప్పారం , సింధుజ నారాయణగిరి, అభి రాపాకపల్లి, నక్షత్ర ముప్పారం,2 ఆంగ్ల ఉత్సవంలో విలక్షణ గర్ల్స్ ధర్మసాగర్, వర్షిత నారాయణగిరి ,అపూర్వ బాయ్స్ ధర్మసాగర్, అభి రాపాకపల్లి3 తెలుగు లిఖిత్ ఉత్సవంలో సింధుజ నారాయణగిరి ,అభి రాపాకపల్లి ,జెన్నిఫర్ దేవనూర్ హరిజనవాడ ,4ఆంగ్ల లికితోత్సవంలో అద్విత ఎల్కుర్తి ,విలక్షణ గర్ల్స్ ధర్మసాగర్, అరవింద్ రాపాకపల్లి, 5 గనితోత్సవంలో సాయి చరణ్ ముప్పారం ,నిత్యశ్రీ గర్ల్స్ ధర్మసాగ, భరత్ ఉనికి చర్ల వరుసగా ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు పొందారు.ఇంకా ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు, మండల పరిషత్ బాలుర పాఠశాల ఉపాధ్యాయ బృందం, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో జోరందుకున్న బీజేపీ ప్రచారం

- **బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం ఖాయం**
- **భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 25:**మంగళవారం రోజు మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా టెక్మాల్ మండల ప్రభరీగా నియమించబడ్డ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, టేక్మాల్ మండలంలోని 477 పట్టభద్రుల ఓటర్లకు 25 మందికి ఒక ఇన్చార్జిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కొరకు మండలంలోని 17 ఓట్లకు ఇద్దరు ఇన్చార్జిలను నియమించి వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం అత్యంత ఆవశ్యకమని, పదేళ్లు తెలంగాణని దోచుకున్న బీఆర్ఎస్, ఏడాది కాలంలోనే అసమర్థ పాలనతో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్ పార్టీలను భూస్థాపితం చేయాలంటే భారతీయ జనతా పార్టీ గెలుపు తప్పనిసరి అన్నారు. సంస్థాగత ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు బిజెపి బలోపేతం కావాలని అన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి ఎమ్మెల్సీల గెలుపుకు దోహదపడాలని సూచించారు.

## మీకు అండగా నిలుస్తా.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా..

- **సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికి ఎంపీ రఘురాం రెడ్డి అభయం**



**సి కె న్యూస్ ప్రతినిధి,సత్తుపల్లి:** తీవ్ర దుమ్ము, వాయు కాలుష్యానికి కారణమైన కిష్టారం వద్ద గల సింగరేణి ఓపెన్ కాస్ట్ శైలో బంకర్ ను తొలగించాలని కోరుతూ.. 16 రోజులుగా స్థానికులు రిలే నిరాహార దీక్ష చేస్తుండగా.. ఖమ్మం ఎంపీ రామ సహాయ%శీ% రఘురాం రెడ్డి మంగళవారం ఆ శిబిరాన్ని సందర్శించారు. తీవ్ర అనారోగ్యం పాలవుతున్నామని.. వారు తెలపగా ఎంపీ స్పందిస్తూ .. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అభయమిచ్చారు. ఉపముఖ్యమంత్రి, జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ పట్టుదలతో క్రీడల్లో రాణించాలి:అంబర్ పేట సిఐ. కృష్ణాంజనేయులు.



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఫిబ్రవరి 25.::** నేటి బాలలే.. రేపటి పౌరులు అని,నేటి బాల క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలంటే పట్టుదల క్రమశిక్షణతో క్రికెట్ రంగంలో రాణిస్తే.. మకుటం లేని మహారాజుగా నిలుస్తారని హైదరాబాద్ జిల్లా అంబర్ పేట ఇంటెలిజెన్స్ సీఐ కృష్ణాంజనేయులు అన్నారు.. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో క్రికెట్ నెట్ ప్రాక్టీస్ లో క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్న బాల క్రీడాకారులను ఆయన ఆప్యాయంగా పలకరించి క్రికెట్ విభాగంలో మెలకువలను తెలుపుతూ క్రికెట్ కోచ్ మతిన్ చెప్పిన సూచనలను పాటించాలని తెలిపారు. తాను తన బాల్య దశ నుంచి అథ్లెటిక్ విభాగంలో రన్నర్ స్థానంలో నిలిచానని, ఈ విభాగంలో నా బాల్య దశలోనే రన్నర్ స్థానానికి రావడం కోసం పట్టుదల క్రమశిక్షణతో లాన్ టెన్నిస్ లో అతి తక్కువ పారితోశికంతో పని చేస్తూ అథ్లెటిక్ లో రాణించాలని నా బాల్య దశలోనే నేను పోలీస్ డిపార్ట్మెంట్లో చేరాలనే ఆశయం పెట్టుకున్నానని, అథ్లెటిక్ విభాగంలో కూడా కొనసాగాలనే దృఢ సంకల్పంతో ఆశయం పెట్టుకున్నానని, ఆశయాల కనుగుణంగా రాణించాలంటే కృషి, క్రమశిక్షణ , పట్టుదల ఎంతో అవసరమని, మీరు కూడా పట్టుదల క్రమశిక్షణతో క్రీడల్లో మెలిగినప్పుడే మీరు ఎంచుకున్న లక్ష్యాలకు చేరుకుంటారని ఆయన అన్నారు. పాఠశాలలో టిచర్, క్రీడల్లో కోచ్ తెలిపిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ఏకాగ్రతతో నేర్చుకుంటే విద్య అయిన క్రీడ ఆయన అలవోకగా సాధన సాధ్యమవుతుందని తెలిపారు..

## ఇళ్ళ స్థలాల సాధన కోసం దశలవారిగా ఆందోళనలు

**మూడు జర్నలిస్ట్ యూనియన్ల నిర్ణయం**



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**ఖమ్మం నియోజకవర్గంలోని ఇళ్ల స్థలాల సాధన కోసం దశలవారిగా పోరాటమే ఏకైక మార్గమని జర్నలిస్టు యూనియన్లు నిర్ణయించాయి.రాష్ట్రప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు యూనియన్ల స్టిరింగ్ కమిటి సమావేశం మంగళవారం ఖమ్మం నగరంలోని టిఎన్ జివో భవనంలో జరిగింది.ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాల కోసం గత ప్రభుత్వం భూమి కేటాయించినప్పటికి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి భూమిని కేటాయించే విషయంలో ప్రసుత్త ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా ఉద్యమమే శరణ్యమని మూడు యూనియన్లు భావించాయి.గత ప్రభుత్వంలో మంత్రివర్గ సమావేశం తీర్మాణం చేసి జివోలు జారీ చేసినప్పటికి ప్రస్తుత ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం అభిప్రాయపడింది.హైద్రాబాద్ లోని జవహర లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటి కి సంబంధించిన విషయంలో సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును ఖమ్మం సోసైటికి అన్వయించి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఈ సమావేశం అభిప్రాయపడింది.జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి కేటాయించేందుకు ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు ఉద్యమబాట పట్టాలని నిర్ణయించాయి.అందులోభాగంగా మార్చి మొదటి వారంలో మూడు యూనియన్లు,స్థంబాద్రి హౌజింగ్ సోసైటి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ తరువాత దశలవారి ఆందోళనకు వెళ్ళాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది.ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల ద్రష్టికి తీసుకేళ్ళీన తరువాత ఆందోళన బాట పట్టాలని మూడు యూనియన్లు ఏకగ్రీవంగా తీర్మాణించాయి.జర్నలిస్టుల కు ఇళ్ళ స్థలాలే సాధనే ఏకైక ఏజెండాగా పోరుబాట పట్టుతామన్నారు.
టియుడబ్ల్యుజె ఐజెయు ఎలక్ట్రాకిన్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, స్థంభాద్రి హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వై సాంబశివరావు, టిజెఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు శెట్టి రజనీకాంత్ ,టిడబ్ల్యుజెఎఫ్ నుంచి రాము పాల్గొన్నారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థల వరస మరణాలపై పోలీసులు చర్యలు తీసుకోవాలి: పి డి యస్ యు





- **రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ను, హైకోర్టును ఆశ్రయిస్తాం.**
- **తక్షణమే శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ను అరెస్టు చేయాలి.**
- **పి డి యస్ యు డిమాండ్.**

**సి కె న్యూస్ ప్రతినిధి:**శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థుల వరస మరణాలపై విచారణ చేయాలని, తక్షణమే చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ను అరెస్టు చేయాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో ఎడిషనల్ డిసిపి నరేష్ కుమార్ కి,ఏసీపీ రమణమూర్తి కి ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా పి డి యస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో డేగల యోగానందిని అనే విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడి వారం రోజులు గడుస్తున్నా ఇంతవరకు కేసు నమోదు చేసి, ఘటన కారణమైన వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని అన్నారు. మల్లంపాటి శ్రీధర్ తన ఆర్థిక, అంగ బలంతో విద్యార్థుల మరణాలపై కేసులు నమోదు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారని అన్నారు. ఇంకా ఎంతమంది విద్యార్థులు బలైయితే పోలీసులు విద్యాశాఖ అధికారులు స్పందిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తన ఆర్థిక దోపిడీ ద్వారా ఇంకా ఎంతమంది ప్రాణాలను శ్రీధర్ బలిగుంటాడని ప్రశ్నించారు. అధికారులు స్పందించకపోవడానికి గల కారణాలను సమాజం ముందు ఉంచాలన్నారు. శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, స్కూల్స్ లో నాసిరికమైన భోజనం విద్యార్థులకు మానసిక వేదన వారి తల్లిదండ్రులకు ఫీజుల దోపిడి తప్ప విద్యను అందించడం లేదని అన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి మల్లంపాటి శ్రీధర్ పై హత్య కేసు నమోదు చేయాలని, విద్యాశాఖ అధికారులు ఈ విద్యాసంస్థల్లో రాబోయే విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియను నిలిపివేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను ప్రభుత్వం టేక్ ఓవర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు. పోలీసులు, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ను , హైకోర్టును ఆశ్రయిస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో. పి డి యస్ యు నాయకులు. సాగర్ గాంధీ కిరణ్ ,కౌసల్య , విజయ్, ప్రశాంత్ మహేష్ భాను పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ పనులపై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి

- **సత్తుపల్లి ట్రంకు భూసేకరణకు నిధులు ఇవ్వాలని సీఎంను కోరిన మంత్రి**
- **తక్షణమే స్పందించి రూ.50 కోట్లు విడుదలకు సీఎం రేవంత్ ఆదేశం**
- **నిధులు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు**
- **ఏన్కూరు పూసగూడెం పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల**
- **పనులు వేగవంతం చేయాలని అధికారులకు తుమ్మల ఆదేశం**
- **సత్తుపల్లికి ఈ ఏడాది నీరు అందిస్తాం మంత్రి తుమ్మల వెల్లడి**

**సి కె న్యూస్ ప్రతినిధి:**ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయని సీతారామ ప్రాజెక్టుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టించారు. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టును యుద్ధ ప్రతిదిన పూర్తిచేసేలా అనుక్షణం అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు. ప్రాజెక్టు పనుల్లో ఎక్కడా కూడా నిర్లక్ష్యం లేకుండా, ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ చూపుతున్నారు. సత్తుపల్లి ట్రంక్ (యాతాలకుంట టన్నెల్ ) భూసేకరణ కు సంబంధించి రూపాయల 80 కోట్లు పెండింగ్ లో ఉండడంతో ఈ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. మొదటి విడతగా రూ.50 కోట్లు నిధులు మంజూరు చేస్తే పనులు ప్రారంభమవుతాయని ప్రాజెక్టు కల సాకారం అవుతుందని సీఎంకు విన్నవించారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి నిధులు విడుదల చేసేలా ఆర్థికశాఖకు ఆదేశాలు జారీ చేశారు.

**రూ.50 కోట్లు విడుదల...**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తక్షణమే సత్తుపల్లి ట్రంకు భూనిర్వాసితులకు రూ.50 కోట్లు చెల్లించేలా ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆర్థిక శాఖ 50 కోట్ల రూపాయలను భూసేకరణకు విడుదల చేసింది.

**సత్తుపల్లి గోదావరి జలాలు...**

సీతారామ ప్రాజెక్ట్ పూర్తిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను తీసుకురావడమే తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల పలుమార్లు ప్రకటించారు. ఆయన లక్ష్యం దిశగా పనుల్లో రాజి లేకుండా నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సీఎం రేవంత్ సత్తుపల్లి ట్రంకు భూసేకరణకు నిధులు మంజూరు చేయడంతో ఈ ఏడాది సత్తుపల్లి కి గోదావరి జలాలు అందిస్తానని మంత్రి తుమ్మల సీఎంకు హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్టు సత్తుపల్లి ట్రంకు కెనాల్ పూర్తయితే సత్తుపల్లి లో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది.ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల సీతారామ ప్రాజెక్ట పనులను వేగవంతం చేసేలా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే ఏన్కూరు, పూసగూడెం పనులను పరిశీలించారు పనులు నత్తనడకన సాగడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

# తలనొప్పిగా మారుతున్న రాజా సింగ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 25, :** గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కాంట్రవర్సీ స్టేట్‌మెంట్లతో రాష్ట్ర బీజేపీ ప్రతిష్టని మరింత మసకబారుస్తున్నారని ఆ పార్టీ వర్గాలు లబోదిబో మంటున్నాయి. రాజాసింగ్‌ను పార్టీ నుంచి తప్పించాలని చూస్తున్నారన్న అనుమానం వచ్చే లోపే ఆయన మరో బాంబ్ పేల్చేస్తున్నారు. పార్టీ కార్యకలాపాలకు రాజసింగ్ తనకి తానుగా దూరంగా ఉంటున్నారని అనుకునే లోపే ఆ బీజేపీ కార్యక్రమాలపై, రాష్ట్ర నాయకత్వ తీరుపై ఆయన దుమ్మెత్తి పోస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటూ బతికేస్తా అంటూనే ఆ పార్టీ నేతలపై విరుచుకుపడుతున్నారు. చిల్లర రాజకీయాలకు దూరంగా వెళ్లి నా హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుకుంటానని చెప్తూనే.. ఆ పార్టీ ఆ పార్టీ నాయకత్వం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే ఉలిక్కి పడతారన్నట్టు రాజా సింగ్ చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పలేని పరిస్థితుల్లో రాష్ట్ర నాయకత్వం తేలు కుట్టిన దొంగలా మిగిలిపోతుంది. ప్రతిసారి రాజాసింగ్ సంధిస్తున్న ప్రశ్నలకు, చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పలేని రాష్ట్ర నేతలు రాజా సింగ్‌ను శత్రువులా చూస్తున్నారన్న టాక్ వినిపిస్తుంది. రాజాసింగ్ దూకుడుని అడ్డుకోలేకపోతున్న రాష్ట్ర నాయకత్వం ఆయనకు పార్టీ పరంగా పూర్తిస్థాయిలో చెక్ పెట్టేయాలనే యోచనలో ఉందంట. ఆ క్రమంలో రాజాసింగ్ పార్టీలో ఉన్నా లేకున్న ఒకటే అన్న భావనలో రాష్ట్ర నాయకత్వం ఉందనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ సంస్థాగతంగా జరుగుతున్న పార్టీ వ్యవహారాలపై కూడా సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తున్నారని.. అందుకే ఆయనకున్న సోషల్ మీడియా ఎకౌంట్లు కూడా నిషేధించారంటున్నారు. తాజాగా రాజాసింగ్ సోషల్ మీడియా ఖాతాపై మెటా నిషేధం విధించింది. ద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రదర్శనలకు సంబంధించి ఆయన పోస్టు చేసిన వీడియోలను తొలగించింది. రాజాసింగ్ 2024వ సంవత్సరంలో ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లో విద్వేష పూరిత ప్రసంగాలు చేశారని ఇండియా హేట్ ల్యాబ్ నివేదిక వెల్లడించిందిరాజాసింగ్ పాల్గొన్న రాజకీయ ర్యాలీలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, మతపరమైన ఊరేగింపులు, నిరసన ప్రదర్శనలు, జాతీయ వాద ర్యాలీల వీడియోలను అధ్యయనం చేసి అవి ద్వేషపూరితమైనవని నిర్ధారించింది. దీంతో బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్‌కు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలను ఐటీ దిగ్గజ సంస్థ మెటా తొలగించింది. ప్రమాదకరమైన వ్యక్తులు, సంస్థల ఖాతాలను మెటా స్తంభింప చేసి, వారి పోస్టులను తొలగిస్తుంటుంది. ఫేస్‌బుక్ లో రాజాసింగ్ కు చెందిన 495 ద్వేషపూరిత ప్రసంగ వీడియోలు, యూట్యూబ్‌లో 211 వీడియోలను మెటా తొలగించింది.అయితే తనను, తన హిందుత్వవాదాన్ని ధైర్యంగా ఎదుర్కోలేకే పార్టీలో కొన్ని పెద్ద తలకాయలు తన సోషల్ మీడియా అకౌంట్లు రద్దు చేయించాయని రాజాసింగ్ ఆరోపిస్తున్నారు. ఆ క్రమంలో రాజా సింగ్ వర్సెస్ పార్టీ నాయకత్వం మధ్య పంచాయితీ మరింత పీక్ స్టేజ్ కి చేరిందనే చర్చ జోరుగా సాగుతోంది.

అంతేకాదు పార్టీలో రాజాసింగ్ ను పక్కన పెట్టాలని చూస్తున్న ఆ పెద్ద తలకాయలు ఎవరనేది ఇంట్రస్టింగ్ గా మారింది. అయితే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ చేస్తున్న తిరుగుబాటుకు ప్రజల్లోనూ మద్దతు పెరుగుతోంది. అంతేకాదు ఇటు పార్టీ వర్గాల్లోనూ మద్దతు పెరుగుతుండటంతో పార్టీలో ఇంకొందరు కూడా తిరుగుబాటుకు సిద్దమవుతున్నారా? అన్న చర్చ మొదలైందిరాజాసింగ్ పంచాయితీ పార్టీలో సంస్థాగతంగా రచ్చ రేపుతుంటే, మరోపక్క పార్టీ సంస్థగత ఎన్నికలు, రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి, ఎమ్మెల్సీ ఎన్నికలు బీజేపీలో మరింత హీట్ పెంచుతున్నాయి. ఒకవైపు పార్టీలో రాజాసింగ్ పంచాయితీని చక్కబెట్టలా..? సంస్థగత ఎన్నికలపై ఫోకస్ పెట్టాలా..? అధ్యక్ష రేసులో కొత్త పాత నేతల మధ్య నడుస్తున్న వార్‌ను చల్లార్చలా..? లేక జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై దృష్టి పెట్టాలా అనేదానిపై అధిష్టానం తర్జన భర్జన పడుతోందంట. అలా బీజేపీలో ఎవరి గోల వారిది అన్నట్లు తయారైతే.. బీజేపీలోకి వలస వచ్చి పదవుల్లో ఉన్న నేతలు తమ వాయిస్ గట్టిగా వినిపిస్తున్నారు.కొత్త నేతలు పదవులకు పనికిరారా, ప్రచారానికి మాత్రమే పనికొస్తారా..? ఎన్నికల్లో సర్వ శక్తులు ఒడ్డి గెలిచాక ఇలాంటి అవమానాలకు గురి చేయడం సరికాదని, అయా నేతల వర్గాలు బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఒకవైపు గెలిచామనే సంతృప్తి కన్నా పదవులకు అర్హులు కాదని నేతలు చేస్తున్న వాఖ్యలపై కొత్త నేతల అనుచరులు అసహనంతో కనిపిస్తున్నారు. ఎవరి అభిప్రాయాలు వారు చెప్పుకోవడం తప్పు కాదని.. అయితే సంస్థాగత వ్యవహారాలకు సంబంధించి బహిరంగంగా మాట్లాడమేంటని బీజేపీలో పుట్టి పెరిగిన నేతలపై ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు ఫైర్ అవుతున్నారు.తాజాగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, ఆయా జిల్లాల ఇన్చార్జి లు, కొత్తగా ఎన్నికైన అధ్యక్షులతో సమావేశమైన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సల్ ఒక్కొక్కరికి గట్టిగానే ట్రీట్మెంట్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. సంస్థాగత ఎన్నికలు, పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నేతల మధ్య పెరుగుతున్న విభేదాలపై అసహనం వ్యక్తం చేశారంట. ఎవరికి ఎవరూ బాస్‌లు కాదు.. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో పార్టీ లైన్ క్రాస్ చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని గట్టిగానే వార్నింగ్ ఇచ్చారంట. ఇదంతా చూస్తూ రాష్ట్ర కమల దళంలో జరుగుతున్న అంతర్గత, బహిరంగ కుమ్ములాటలకు అధిష్టానం ఇస్తున్న ట్రీట్మెంట్ లు ఏ మాత్రం సరిపోవడం లేదని కేడర్ పెదవి విరుస్తోంది. మరి ఎలాగైన రచ్చ గెలవాలని చూస్తున్న బీజేపీ ఇంటిని ఎప్పటికి చక్కపెట్టుకుంటుందో చూడాలి.

# రంగంలోకి ర్యాట్ హోల్ మైనర్స్...

**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 25, :** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం మార్గం ప్రమాద ఘటనలో చిక్కుకుపోయిన 8 మందిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.. ఇప్పటికే రెస్క్యూ ఆపరేషన్ లో ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీ డీఆర్ఎఫ్, సింగరేణి బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన ఎనిమిది మందిని కాపాడేందుకు గత శనివారం అర్ధరాత్రి ఘటన స్థలానికి రక్షణ బృందాలు చేరుకున్నాయి. సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన వారిని బయటకు తీయడానికి ప్రయత్నాలను వేగవంతం చేశాయి.. మొత్తం సహాయక చర్యల్లో 24 మందితో కూడిన ఆర్మీ బృందం.. 130 మంది ఎన్డిఆర్ఎఫ్.. 24 మంది హైడ్రా బృందం.. 24 మందితో కూడిన సింగరేణి కాలరీస్ రెస్క్యూ టీమ్.. 120 మంది కూడిన ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నారు. అయితే మట్టి, నీరు సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తోంది.. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో 14వ కిలోమీటర్ వద్ద పైకప్పు కూలడంతో ఈ ఘటన జరిగింది. అయితే ఇప్పటివరకు 13.5 కిలోమీటర్ల వరకు సహాయక బృందాలు వెళ్లాయి. అయితే ఇంకో అర కిలోమీటర్ వెళ్లడానికి నీరు, మట్టి అడ్డంకులు కల్పిస్తున్నాయి. ఈ అడ్డంకులను అధిగమించడానికి సహాయక బృందాలు చేయని ప్రయత్నం అంటూ లేదు. నీరు, మట్టి, బురదను తోడేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.. అయితే 200 మీటర్ల గ్యాప్ లోనే 8 మంది ఉన్నారని తెలుస్తోంది. పనులు జరుగుతున్న సమయంలో నీరు ఉధృతంగా రావడం వల్ల టన్నెల్ బోరింగ్ మిషన్ ఇప్పటికే 80 మీటర్లు వెనక్కి వచ్చినట్టు తెలుస్తోంది. టన్నెల్ మిషన్ రావడం వల్ల దాదాపు 200 మీటర్లలో గ్యాప్ ఏర్పడింది. ఆ గ్యాప్ లోనే 80 మంది చిక్కుకున్నారని తెలుస్తోంది. అందులో చిక్కుకున్న వారిని రెస్క్యూ బృందాలు పిలుస్తున్నాయి. అయినప్పటికీ వారి నుంచి ప్రతిస్పందన లేదు. మరోవైపు రెస్క్యూ బృందాలకు టన్నెల్ బోరింగ్ మిషన్ వెనుక భాగం కనిపించినట్టు తెలుస్తోంది. అయితే సొరంగం పైకప్పు కూడడం వల్ల టన్నెల్ బోరింగ్ మిషన్ మట్టిలో పూడుకు పోయింది. అయితే చిక్కుకున్న 8 మందిలో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టీబీఎం ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారు. సహాయక చర్యలను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పి వైభవ్ గైక్వాడ్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.నాఃఅ సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించడానికి తెలంగాణ ప్రభుత్వం ర్యాట్ హోల్స్ మైనర్స్ ను రంగంలోకి దించింది.. వారు ఆదివారం ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. ఈ బృందంలో ఆరుగురు మైనర్లు ఉన్నారు. కొద్దిసేపటి క్రితమే వారు సొరంగం వద్దకు చేరుకున్నారు. 2023లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలో సిల్కియారా సొరంగంలో 41 మంది

కార్మికులు చిక్కుకున్నారు. 17 రోజుల వరకు ప్రయత్నించినప్పటికీ వారిని అధికారులు బయటికి తీసుకురాలేకపోయారు. చివరికి ర్యాట్ హోల్ మైనర్లు రంగంలోకి దిగి.. రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. యంత్రాల సహాయంతో అనుబంధ సొరంగాలు తవ్వారు. ఆ తర్వాత వారిని ఒక రోజులోనే బయటకు తీసుకొచ్చారు. ఇప్పుడు ఎస్ ఎల్ బీ సీ సొరంగంలో చిక్కుపోయిన వారిని కూడా ర్యాట్ హోల్ మైనర్స్ అదేవిధంగా బయటికి తీసుకొస్తారని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఇతర సహాయక బృందాలతో కలిసి ర్యాట్ హోల్ మైనర్స్ రెస్క్యూ ఆపరేషన్ చేపడతారని తెలుస్తోంది.

# ఏనుమాముల మార్కెట్ కు పోటెత్తిన మిర్చి- ధర పడిపోతుండటంతో రైతుల్లో దిగులు



**వరంగల్, ఫిబ్రవరి 25, :** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు ఎర్ర బంగారం పోటెత్తింది. యార్డు మొత్తం మిర్చి బస్తాలతో నిండిపోయింది. సుమారు 80 వేల మిర్చి బస్తాలు మార్కెట్ కు వచ్చాయి. అయితే ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర రావడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆసియాలోనే రెండో అతి పెద్ద మార్కెట్ గా పేరున్న వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సోమవారం ఎరుపెక్కింది. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి రైతులు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకురాగా.. యార్డు మొత్తం బస్తాలతో నిండిపోయింది. వరుసగా శని, ఆదివారం రెండు రోజుల పాటు వ్యవసాయ మార్కెట్ కు సెలవులు రావడం, సోమవారం తిరిగి మార్కెట్ ఓపెన్ కావడంతో రైతులు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకొచ్చారువివిధ ప్రాంతాల నుంచి సుమారు 80 వేల బస్తాలతో రైతులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డుకు రాగా, యార్డు మొత్తం ఎర్ర బంగారంతో నిండిపోయింది. కాగా ఓ వైపు మార్కెట్ యార్డుకు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకు వస్తున్నా.. ఆశించిన స్థాయిలో రేటు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కు దేశీ మిర్చి, వండర్ హాట్, యూఎస్ 341, డీడీ, దీపిక ఇలా వివిధ రకాల మిర్చి వస్తుండగా, దేశీ మిర్చి మినహా మిగతా ఏ రకానికీ 20 వేల గరిష్ట ధర రావడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో మిర్చి ధరలు రోజురోజుకు పడిపోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడి, వచ్చిన దిగుబడి, మార్కెట్ లో పలుకుతున్న ధరకు ఏమాత్రం పొంతన ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ వ్యాపారులంతా కుమ్మక్కై మిర్చి ధరలు తగ్గిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కానీ ఎగుమతులు తగ్గడమే మిర్చి ధర పడిపోవడానికి కారణమని వ్యాపారులు చెబుతుండటం గమనార్హం. కాగా గతేడాది క్వింటా మిర్చి రూ.20 నుంచి 40 వేలు పలికింది.ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో ధరలు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. లక్షల్లో పెట్టుబడి పంటలు సాగు చేస్తే మార్కెట్ లో రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకే ధర కడుతున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకుని మిర్చి రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.కొంతమంది రైతులు ఆర్థిక పరిస్థితులు బాగోలేక మిర్చి తగ్గువ రేటుకే అమ్ముకుంటుండగా, మరికొందరు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ చుట్టూ ఉన్న కోల్డ్ స్టోరేజీలు మిర్చి బస్తాలతో నిండిపోతున్నారు. కాగా గతేడాది కూడా ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో చాలా మంది వ్యాపారుల మిర్చి బస్తాలు కూడా కోల్డ్ స్టోరేజీల్లోనే మూల్గుతున్నాయి. ఇప్పటికే దాదాపు 10 లక్షల బస్తాలకుపైగా కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉండగా, అందులో 90శాతానికిపైగా వ్యాపారులే కావడం గమనార్హం. ఇదిలాఉంటే ఈసారి కూడా ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో మిర్చి ధర పెరగడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. మున్ముందు మరింత ధర పతనం అయ్యే అవకాశం లేకపోలేదని స్పష్టం చేస్తున్నారు.వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా పడిపోయినప్పుడు, రాష్ట్రాలు సాయం కోరితే మద్దతు ధర పథకాల పరిధిలోకి రాని వ్యవసాయ ఉత్పత్తులను కేంద్రం సేకరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఆ నష్టాలను భరిస్తుంది. దీనికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని పేరు పెట్టారు. కేంద్రం గిట్టుబాటు ధర ప్రకటించే వాణిజ్యపంటల జాబితాలో మిర్చి చేర్చకపోవడం వల్ల మిర్చికి ఈ ఫథకాన్ని అమలు చేస్తున్నారు. ఎగుమతులు కేంద్రం చేతిలోనే ఉంటాయి కాబట్టి..ఎగుమతి విధానంపై కేంద్రం కొన్ని నిర్ణయాలు తీసుకుంటే డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.

## చివరి దశకు కుంభమేళ



ప్రయాగ్ రాజ్ కుంభమేళ ప్రస్తుతం భక్తజన సంద్రంగా మారింది. ప్రతి రోజు ఫిబ్రవరి 26న మహా శివరాత్రి వేళ చివరి షాహిస్నానం ఉండనుంది. ఈ క్రమంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అంతేకాకుండా.. త్రివేణి సంగమం పుణ్యస్నానాలకు వస్తున్న భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా యూపీ సర్కారు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. 144 ఏళ్ల తర్వాత ఏర్పడిన కుంభమేళ కావడంతో భక్తులు ఎలాగైన పుణ్యస్నానాలు ఆచరించాలని ఆసక్తి చూపిస్తున్నారు.ఇదిలా ఉండగా.. ప్రస్తుతం కుంభమేళ చివరి దశకు చేరుకుంది. కుంభమేళకు ఇప్పటి వరకు దేశజనాభాలో సగం మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సర్కారు ప్రకటించింది. అంతే కాకుండా.. ఈసారి కుంభమేళ దాదాపుగా.. 60 కోట్ల మంది దాటి పోయేందుకు కూడా ఆస్కారం ఉందని అధికారులు చెబుతున్నారుఈ క్రమంలో ప్రస్తుతం ప్రయాగ్ రాజ్ కు కుంభమేళకు ఎలాగైన వెళ్లి దర్శనం చేసుకొవాలని భక్తులు భావిస్తున్నారు. దీనికోసం ఇండియన్ రైల్వేస్ కోసం ప్రత్యేకంగా కుంభమేళకు రైళ్లను నడిపిస్తుంది. అంతే కాకుండా.. కుంభమేళ చివరి రెండు రోజుల్లో కూడా భారీగా రైళ్లను నడుపనున్నట్లు తెలిపింది.మరొవైపు.. కుంభమళలో ఇతర రైళ్లను నిలిపివేసినట్లు ఇండియన్ రైల్వేస్ ఒక ప్రకటన విడుదల చేసింది. మొత్తంగా భక్తులు ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా.. అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. మొత్తండా ప్రయాగ్ రాజ్ కుంభమేళకు ఇప్పటి వరకు.. రాజకీయ ప్రముఖులతో పాటు, సెలబ్రీటీలు కూడా దర్శనాలకు పొటేత్తారు. మొత్తంగా కుంభమేళ షాహి స్నానాలకు మరో రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో భారీగా భక్తులు తరలి వస్తున్నారు.

## కొమురవెల్లిలో శివరాత్రి శోభ

తెలంగాణ జానపద సంస్కృతి, సంప్రదాయంనికి పుట్టినిల్లుగా విరాజిల్లుతు కొండసారికాల్లో వెలసిన కోరమిసల మల్లన్న భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్నది కొమురవెల్లి క్షేత్రం.

మహాశివరాత్రి సందర్భంగా మల్లన్న ఆలయంలో ఫిబ్రవరి 26 అర్ధరాత్రి ఆలయ సంప్రదాయం ప్రకారం లింగోధ్భోవ కాలంలో మల్లన్న గర్భగుడిలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు ఆలయ అర్చకులు .అదే సమయాన ఆలయ తోటబావి ప్రాగణంలో ఒగ్గుపూజరులచే(యాదవులు) పసుపు, కుంకుమ, తెల్లపిండి, పచ్చపిండి,సున్నేరు పంచారంగులతో స్వామివారి పెద్దపట్నన్ని 41 వరుసలతో ఏర్పాటు చేస్తారు.మహాశివరాత్రి పర్వదినాన్ని సందర్భంగా కొమురవెల్లి మల్లన్న ఆలయానికి తెలంగాణ జిల్లాల నుండి కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు స్వామివారి దర్శనం, వసతి సౌకర్యం, ప్రసాదాల లభ్యత లేకుండా ,శివరాత్రి సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి వసతి, క్యూ లైన్లో ఇబ్బందులు,పార్కింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు భక్తులు పెద్దపట్నాన్ని చూడడానికి వీలుగా ఏర్పాట్లు పూర్తి చేశామని అలాగే మంగళవారం అర్ధరాత్రి నిర్వహించే పెద్దపట్నానికి కావలసిన అన్ని ఏర్పాట్లు ఒగ్గుపూజరుల సహాయంతో చేశామని ,ప్రభుత్వ శాఖల అధికారులు,పోలీసుల సహకారంతో మహఘట్టమైన పెద్దపట్నం వద్ద ఎలాంటి అసౌకర్యం ,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, ఆలయ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని వారు ఆలయ అధికారులు తెలిపారు.

## తాగి.. ఊగి.. నడి రోడ్డుపై తైతక్కలాడి..

### మహిళా హోంగార్డుపై దాడి చేసిన మందుభామ

### మద్యం మత్తులో యువతి హల్చల్

### మూవీ ఆర్టిస్టు మేకల సరితపై మధురానగర్ పోలీసుస్టేషన్ లో కేసు నమోదు

యువతి మందేసిన మైకంలో నడిరోడ్డుపై చిందులేసింది. తాగి ఊగి రోడ్డుపై తైతక్కలాడింది. మూవీ ఆర్టిస్టు మేకల సరిత మధురానగర్ లోని మెయిన్ రోడ్డుపై పోలీసులకు చుక్కలు చూపించింది. మద్యం తలకెక్కిన మైకంలో చరణ్ అనే వ్యక్తిని దుర్భాషపడింది. అటుగా వెళ్ళేవారిని వదలకుండా విరుచుకుపడింది. అడ్డుకునేందుకు యత్నించిన పోలీసుల విధుల్ని ఆటంకపర్చింది. న్యూసెన్స్ సృష్టించి వీరంగం చేసింది. అడ్డుకునేందుకు యత్నించిన మహిళా హోంగార్డ్ పై సైతం దాడి చేసింది. మూవి ఆర్టిస్టు సరిత ప్రవర్తనతో పోలీసులు విసిగిపోయి.. ఆమె భర్త రాజేష్ కు ఫోన్ చేసి పిలిపించి అప్పగించారు. మద్యం మత్తులో వీరంగం చేస్తున్న ఆమెని ఇంటికి తీసుకెళ్ళాలని భర్త రాజేష్ కు సూచించారు. సరిత పై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## అన్నమయ్య జిల్లాలో ఏనుగుల బీభత్సం..

### ఐదుగురు భక్తుల మృతి

అన్నమయ్య జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. ఏనుగుల దాడిలో ఐదుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. శివరాత్రిని పురస్కరించుకొని వై.కోటకు చెందిన భక్తులు ఆలయానికి వెళు తుండగా ఓబులవారిపల్లె మండలం గుండాలకోన వద్ద ఏనుగుల మంద వారిపై దాడి చేసింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## 300 రోజులుగా ఐఎస్ఎస్ లోనే

ఎనిమిది రోజుల కోసం వెళ్లి, దాదాపు 300 రోజులు అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు సునీత విలియమ్స్. అయితే ఆమెను ఇంతకాలం అంతరిక్షంలోనే ఉంచడానికి కారణం.. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ రాజకీయాలే అంటూ ఇటీవల ట్రంప్ సంచలన కామెంట్ చేసారు. ఇక, తగుతునమ్మా అని.. ఆ కామెంట్లను ఎలన్ మస్క్ సమర్థించారు. అయితే, మస్క్ తీరుపై మాజీ ఆస్ట్రోనాట్ మోగెన్సెన్ తీవ్రంగా మండిపడ్డారు. అబద్దాలు చెప్పొదంటూ హెచ్చరించారు.ప్లాన్ చేసింది ఎనిమిది రోజులే కానీ? ఇప్పుడు, దాదాపు 300 రోజులు అంతరిక్షంలో చిక్కుకుపోవాల్సి వచ్చింది సునీతా విలియమ్స్. సాంకేతిక సమస్యల మధ్య భూమికి తిరిగి రావాల్సిన స్టార్‌లైనర్ మొరాయిస్తుందంటూ? పరిష్కారం కోసం నాసా నెలల తరబడి ప్రయత్నాలు చేసింది. చివరికి, మొండిగా నమ్మిన బోయింగ్‌ను కాదని.. మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ నుండి రెస్క్యూ ఫ్లేట్‌ని పంపిస్తామని నాడు బైడెన్ ప్రభుత్వం చెబుతూ వచ్చింది. అప్పుడనీ.. ఇప్పుడనీ.. గతేడాది జూన్ నుండీ ఇప్పటి వరకూ సాగదీసి, లాగదీసి.. రాబోయే మార్చి నెలలో భూమికి తిరిగి వస్తారని ఇటీవలే ప్రకటించారుస్పేస్ ఎక్స్ అభివృద్ధి చేసిన డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ మార్చి 12వ తేదీన ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్తుంది. మార్చి 19వ తేదీన వ్యోమగాములతో తిరిగి భూమిని చేరుతుందని ప్రకటించారు. ఇక, 8 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఎన్నో అనుమానాలను పటాపంచలు చేస్తూ మార్చి 19న సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు భూమ్మీద కాలుమోపనున్నారు.అయితే, గత నవంబర్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న వ్యోమగాములకు సంబంధించి ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అందులో సునీతా విలియమ్స్ ఎప్పుడూ లేనంత సన్నగా కనిపించారు. వెయిట్ లాస్ అడ్వర్టైజ్‌మెంట్‌లో చూపించినట్లు 'అప్పుడు అలా, ఇప్పుడు ఇలా' అన్నవిధంగా సునీతా విలియమ్స్ ఫోటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. ఈ ఫోటోలో సునీతా విలియమ్స్ బరువు తగ్గినట్లుగా, నీరసంగా ఉన్నట్లు, బుగ్గలు లోపలికి వెళ్లినట్లుగా కనిపించారు.ఈ ఫోటో ఇంటర్నెట్‌లో అందర్నీ ఆందోళనకు గురి చేసింది. ఆమె పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని, అందువల్లనే ఆమె బలహీనంగా కనిపిస్తున్నారని అమెరికాకు చెందిన సియాటిల్ నివాసి, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నిపుణులు డాక్టర్ వినయ్ గుప్తా కామెంట్ చేశారు. దీంతో సునీతా విలియమ్స్ ఆరోగ్య పరిస్థితిపై పెద్ద ఎత్తున చర్చ రాజుకుంది. అంతరిక్ష కేంద్రంలో ఎక్కువ రోజులపాటు ఉండటం వల్ల సునీత విలియమ్స్ ఆరోగ్యం క్షీణిస్తుందని, దీనికి అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా వైఫల్యమే కారణమంటూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వినిపించాయి.అయితే, పలు సందర్భాల్లో ఐఎస్ఎస్‌లో తాము సేఫ్‌గా ఉన్నట్లు ఇద్దరు వ్యోమోగాములు వెల్లడించారు. ఈ సుదీర్ఘ సమయంలో? సునీతా విలియమ్స్ అత్యధిక సమయం స్పేస్‌వాక్ చేసిన మహిళా వ్యోమగామిగా రికార్డు కూడా నెలకొల్పారు. ఆమె 62 గంటల 6 నిమిషాల పాటు అంతరిక్షంలో నడిచారు. వ్యోమనౌకలో సాంకేతిక సమస్య వచ్చినప్పుడు దాంట్లో నుంచి బయటకొచ్చి కొన్ని రిపేర్లు కూడా చేశారు. 6.5 గంటల పాటు ఈ ప్రక్రియ కొనసాగింది.సునీత తొమ్మిదో స్పేస్ వాక్ కాగా.. విల్‌మోర్‌కు ఐదోది. మొత్తం 62.6 గంటల పాటు ఈ విన్యాసంలో సునీత పాల్గొన్నారు. దీంతో గతంలో నాసా వ్యోమగామి పెగ్గీ విట్సన్ పేరిట 60.21 గంటల పాటున్న స్పేస్‌వాక్ రికార్డును సునీత అధిగమించారు. రిపేరింగ్ టైమ్‌లో ఐఎస్ఎస్ నుంచి బయకొచ్చి, రేడియో ఫ్రీక్వెన్సీ గ్రూప్ యాంటినా వ్యవస్థ సహా ప్రైమరీ ఆబ్జెక్టివ్‌లను పూర్తిచేశారు. అక్కడి ఉపరితలంపై నమూనాలను ల్యాబ్ విశ్లేషణ కోసం సేకరించారు.ఏది ఏమైనప్పటికీ.. ఆరు నెలల కంటే వ్యోమగాములు అంతరిక్షంలో ఎక్కువకాలం ఉంటే వారి ఎముకల సాంద్రత తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అందుకే, ఇన్ని రోజుల తర్వాత తిరిగి భూమి పైకి వస్తున్నప్పటికీ.. వచ్చాక తలెత్తే సమస్యలపై ఇటీవల తీవ్ర చర్చ జరిగింది. దాన్ని ఊహించుకుంటేనే భయమేస్తోందని కూడా వ్యోమోగాములు అన్నారు. గ్రావిటీలో చాలా ఇబ్బంది ఉంటుందనీ? వీళ్లు 8 నెలలుగా గాలిలో తేలిన వీళ్లు.. భూమిపైకి రాగానే కూర్చోలేరు.. పడుకోలేరు.. నిలబడలేరు.. నడవలేరని అంటున్నారు. ఒక పిన్నీసుని కూడా ఎత్తడానికి చాలా ఒత్తిడి ఉంటుందనీ.. అదేదో డంబెల్ మోసినట్లు ఉంటుందని చెబుతున్నారు.ఇప్పటి వరకూ తేలుతూనే గడిపారు కాబట్టీ గురుత్వాకర్షణ కలిగిన వాతావరణంలోకి వస్తే ఎన్నో సమస్యలు ఎదురవుతాయనీ.. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోవడానికి చాలా టైమ్ పట్టే అవకాశం ఉందని అంటున్నారు. ముఖ్యంగా శరీరమంతా ఏదో భారంగా అనిపిస్తుంది. రక్తనాళాలు, గుండె పనితీరులో కూడా ఇబ్బంది ఉంటుందనీ.. ఒక్కోసారి, గుండె ఆగిపోయే పరిస్థితి వస్తుందని వైద్యులు అంటున్నారు. ఈ పరిస్థితుల్లో వాళ్లు కొత్తగా నడకను నేర్చుకోవాల్సి ఉంటుందనీ.. చాలా పనుల్లో చిన్నపిల్లల్లా నేర్చుకోవాలని చెబుతున్నారు. ఇక, వీళ్లద్దరూ భూమికి చేరుకున్న తర్వాత? పరిణామాలు ఎలా ఉంటాయన్నది చూడాలి.



## స్మోకింగ్ మానేసినా.. గుండె రిపేర్‌కి చాలా టైం పడుతుంది!

స్మోకింగ్ వల్ల కలిగే నష్టాల గురించి సిగరెట్ పెట్టెల మీదే రాసి ఉంటుంది. అది ఎంత హానికరమో తెలిసినా లెక్కచేయకుండా తాగేస్తుంటారు. ఒకవేళ మానేసినా చాలా రోజుల వరకు హెల్త్ మీద దాని ఎఫెక్ట్ ఉంటుంది. అయితే.. అందరూ అది ఊపిరితిత్తుల మీద ఎక్కువ ప్రభావం చూపిస్తుంది అనుకుంటారు. కానీ.. గుండె మీద కూడా ఎఫెక్ట్ ఎక్కువగానే ఉంటుంది. అందుకే గుండె కోలుకోవడానికి ఎంత టైం పడుతుంది? సంవత్సరాల తరబడి స్మోకింగ్ చేసిన డ్యామేజీ నుంచి బయటపడడం సాధ్యమేనా? అని తెలుసుకోవడానికి కార్డియాలజిస్టులు ఈ మధ్యే ఒక రీసెర్చ్ చేశారు.

దక్షిణ కొరియాలో చేసిన ఈ రీసెర్చ్‌లో లైట్ స్మోకర్స్ అంటే తక్కువగా స్మోకింగ్ చేసేవాళ్లు.. మానేస్తే గుండె మళ్లీ మామూలు స్థితికి రావడానికి ఐదు నుంచి పదేండ్లు పడుతుంది అని తేలింది. హెవీ స్మోకర్స్ మానేసిన తర్వాత గుండె పూర్తిగా కోలుకోవడానికి 25 సంవత్సరాల వరకు పడుతుంది. దక్షిణ కొరియాలో 5.8 మిలియన్ల మంది స్మోకర్లను ట్రాక్ చేసి ఈ స్టడీ చేశారు. ఇందులో 8 ప్యాక్ ఇయర్స్ కంటే తక్కువగా పొగ తాగినవాళ్లను లైట్ స్మోకర్లుగా అంతకంటే ఎక్కువ ప్యాక్ ఇయర్స్ తాగిన వాళ్లను హెవీ స్మోకర్స్‌గా వేరు చేశారు. ప్యాక్ ఇయర్ అంటే.. ఒక వ్యక్తి రోజులో తాగే సిగరెట్ల ప్యాక్‌ల సంఖ్యను మొత్తం పొగతాగిన సంవత్సరాలతో గుణించి లెక్క కడతారు.

### గుండెపోటుకు..

ఢిల్లీలోని ఏఐఐఎంఎస్‌లోని కార్డియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అంబుజ్ రాయ్ ప్రకారం.. "స్మోకింగ్ మానేసిన తర్వాత శరీరంలో దాని ఎఫెక్ట్స్ చాలా కాలం పాటు ఉంటాయి. అవి గుండెపోటుకు దారి తీస్తాయి" కాబట్టి ఎంత తొందరగా మానేస్తే అంత మంచిది. స్మోకింగ్ బాడీ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తుంది. ఇది ధమనుల్లో ప్లాక్(ఫలకం) ఏర్పడటానికి కారణం అవుతుంది. రక్తనాళాల గోడలు దెబ్బతింటాయి. హార్ట్ బీట్ రేట్, బ్లడ్ ప్రెజర్ పెరుగుతాయి. మంచి కొలెస్ట్రాల్ అని పిలిచే హై డెన్సిటీ లిపోప్రొటీన్ (హెచ్‌డీఎల్) తగ్గుతుంది. చెడు కొలెస్ట్రాల్ అని పిలిచే లో డెన్సిటీ లిపోప్రొటీన్ (ఎల్‌డీఎల్ )తోపాటు ట్రైగ్లిజరైడ్స్ పెరుగుతాయి. ఎక్కువగా పొగ తాగడం వల్ల రక్తం చిక్కగా మారుతుంది. ఇవన్నీ గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి.

### హీలింగ్‌కు ఎక్కువ టైం?

స్మోకింగ్ మానేసిన తర్వాత ఊపిరితిత్తులతోపాటు డ్యామేజీ అయిన అన్ని అవయవాలు తక్కవ టైంలోనే రిపేర్ అవుతాయి. కానీ.. గుండెకు మాత్రమే ఎక్కువ టైం పడుతుంది. పొగ మానేసిన తర్వాత కొద్దిరోజుల్లోనే రక్తంలో నికోటిన్, కార్బన్ మోనాక్సైడ్ తగ్గిపోతాయి. ఆక్సిజన్ లెవల్స్ పెరుగుతాయి. గుండెకు కూడా ఎక్కువ ఆక్సిజన్ అందుతుంది. కొన్ని నెలల్లోనే ఊపిరితిత్తులు కూడా నయం అవుతాయి. కఫం లాంటివి తగ్గుతాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండదు. గురక తగ్గుతుంది. చాలామందికి ఇదంతా సంవత్సరంలోనే జరుగుతుంది. కానీ.. గుండె ఆరోగ్యంగా మారడానికి మాత్రం ఐదేండ్లు పడుతుంది. అందుకే "స్మోకింగ్ మానేసినా హెల్త్‌ని నెగ్లెక్ట్ చేయకూడదు. తప్పనిసరిగా సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఊబకాయం లాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలి. బీపీ, బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ చెక్ చేసుకుంటూ కంట్రోల్‌లో ఉండేలా చూసుకోవాలి. ఇలా జాగ్రత్తలు తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధుల రిస్క్ తగ్గుతుంది" అంటున్నారు డాక్టర్ అంబుజ్ రాయ్.

### రెట్టింపు ప్రమాదం

ఈ స్టడీ ముఖ్యంగా 45.8 సంవత్సరాల సగటు వయస్సు ఉన్న మగవాళ్లపై చేశారు. వాళ్లను సగటున 4.2 సంవత్సరాలు ట్రాక్ చేశారు. వాళ్లలో చాలామందికి స్మోకింగ్ మానేసిన తర్వాత కూడా హార్ట్ ఎటాక్స్, స్ట్రోక్స్, హార్ట్ ఫెయిల్యూయర్ లాంటి సమస్యలు వచ్చాయి. గతంలో విపరీతంగా స్మోకింగ్ చేయడమే అందుకు కారణమని డాక్టర్లు తేల్చారు.

అసలు సిగరెట్లు తాగని వాళ్లతో పోలిస్తే.. 30 ప్యాక్ ఇయర్స్ తాగిన వాళ్లకు గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం రెట్టింపు ఉంటుందని తెలిసింది. కాబట్టి స్మోకింగ్ మానేసిన వెంటనే ఆరోగ్యం బాగుపడుతుంది అనుకోవడం ఒక అపోహ మాత్రమే అని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. కొందరికి పూర్తిగా కోలుకోవడానికి కొన్ని దశాబ్దాలు కూడా పట్టొచ్చు.

### మానేయడం కాస్త కష్టమే కానీ..

సిగరెట్ అలవాటును మానుకోవడం అంత ఈజీ కాదు. కానీ.. కుదరని పని కూడా కాదు. సిగరెట్‌లోని నికోటిన్ మెదడులోని ప్లెజర్ సెంటర్స్ మీద పనిచేస్తుంది. కాబట్టి.. సిగరెట్ తాగితే రిలాక్స్‌డ్‌గా అనిపిస్తుంది. అందుకే మానేసిన కొత్తలో చాలామందికి చిరాకు, ఆత్రుత, నిరాశ లాంటివి వస్తుంటాయి. ముఖ్యంగా మొదటి వారంలోనే ఈ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి. కొన్నాళ్లకు క్రమంగా తగ్గుతాయి. సిగరెట్ తాగాలనే కోరికను అదుపులో పెట్టుకోవడానికి ప్యాచెస్, గమ్స్ లాంటి నికోటిన్ రీప్లేస్‌మెంట్లను తీసుకోవాలి. ఇవి క్రేవింగ్స్‌ని తగ్గించడంలో సాయం చేస్తాయి. బాగా నీళ్లు తాగాలి. ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండాలి. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయాలి.

### సైకలాజికల్ ట్రిగ్గర్స్

స్మోకింగ్ చేసేవాళ్లలో చాలామంది సిగరెట్‌ని వాళ్ల డైలీ రొటీన్ లో భాగం చేసుకుంటారు. అంటే.. కాఫీతోపాటు లేదంటే లంచ్ చేసిన వెంటనే సిగరెట్ తాగుతారు. అలాంటివాళ్లు సిగరెట్ తాగకపోతే రోజంతా ఏదో వెలితిగా ఫీల్ అవుతుంటారు. ఇలాంటి సైకలాజికల్ ట్రిగ్గర్లు ఉన్నవాళ్లకు సిగరెట్ మానేయడం కాస్త కష్టమవుతుంది.

వాళ్లు తమ అలవాట్లను మార్చుకోవాలి. కాఫీతో పాటు సిగరెట్ తాగే అలవాటు ఉంటే కాఫీ మానేసి టీ తాగడం అలవాటు చేసుకోవాలి. లంచ్ తర్వాత అలవాటు ఉన్నవాళ్లు లంచ్ చేసిన వెంటనే ఏదో ఒకటి నమలాలి. లేదంటే వాకింగ్ చేయాలి. సిగరెట్ తాగడం మానేసినవాళ్లు.. ఆ అలవాటు ఉన్నవాళ్లకు కొన్నాళ్లపాటు కాస్త దూరంగా ఉండాలి. దానివల్ల టెంప్టేషన్ తగ్గుతుంది.

### ఒత్తిడిని ఎదుర్కోవటానికి..

సాధారణంగా చాలామంది 'స్ట్రెస్ నుంచి బయటపడేందుకే సిగరెట్ తాగుతున్నా'మని చెప్తుంటారు. కొంతవరకు అది కూడా వాస్తవమే. నికోటిన్ వల్ల కాసేపు సంతోషంగా ఉంటారు. కానీ.. స్ట్రెస్ నుంచి బయటపడేందుకు సిగరెట్‌కంటే బెస్ట్ ప్రత్యామ్నాయాలు చాలా ఉన్నాయి. క్రియేటివ్ హాబీస్, ఎక్సర్‌సైజ్, మెడిటేషన్ లాంటివి కూడా స్ట్రెస్‌ని దూరం చేస్తాయి. ఫిజికల్ యాక్టివిటీ వల్ల ఎండార్ఫిన్లు విడుదల అవుతాయి. దానివల్ల మూడ్ బూస్ట్ అవుతుంది. ఒత్తిడి తగ్గుతుంది.

### ధూమపానం ఆరోగ్యానికి హానికరం..

అని అందరికీ తెలుసు. అయినా.. ఎంతోమంది సిగరెట్లు తాగుతూనే ఉన్నారు. వాళ్లలో 'ఏదైనా సమస్య వచ్చినప్పుడు మానేద్దాం లే' అనుకునేవాళ్లు కొందరైతే.. 'ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎంజాయ్ చేస్తాం. వయసు మీద పడిన తర్వాత మానేద్దాం లే' అనుకునేవాళ్లు ఇంకొందరు. వాస్తవానికి ఇలాంటివాళ్లకు తెలియని విషయం ఏంటంటే.. సిగరెట్ మానేసిన వెంటనే పరిపూర్ణ ఆరోగ్యవంతులైపోరు. ముఖ్యంగా అది గుండెకు చేసిన డ్యామేజీ నుంచి కోలుకోవడానికి చాలా టైం పడుతుంది.

### ఊపిరితిత్తుల మీద..

నికోటిన్ శ్వాసనాళాల(బ్రోనికల్ ట్యూబ్స్)ని విస్తరించే ఒక రిలాక్సెంట్‌గా పనిచేస్తుంది. కాబట్టి.. సిగరెట్ మానేసినప్పుడు ఊపిరితిత్తులు కుంచించుకుపోయినట్లు అనిపిస్తుంటుంది. దానివల్ల ఊపిరి తీసుకోవడంలో కొన్ని సమస్యలు ఎదురవుతాయి. అది హైపర్‌వెంటిలేషన్‌కు దారితీస్తుంది. కానీ.. వాటన్నింటినీ తట్టుకుంటే.. ఊపిరితిత్తులు హీల్ అవుతాయి. వాటికవే రిపేర్ చేసుకుంటాయి. కొన్నేండ్ల నుంచి సిగరెట్ అలవాటు ఉన్నవాళ్లు తరచుగా కఫంతో దగ్గుతుంటారు. కఫం ఎక్కువై కొన్నిసార్లు శ్వాసనాళాల్లో అడ్డుపడుతుంటుంది. అలాంటప్పుడు ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడాల్సి వస్తుంది. కానీ.. సిగరెట్ మానేస్తే.. ఈ సమస్య నుంచి కూడా తక్కువ టైంలోనే బయటపడతారు. యాక్టర్ షారుఖ్ ఖాన్ ఒకప్పుడు రోజుకు 100 సిగరెట్లు తాగేవాడు. తప్పని తెలిసినా ఆ అలవాటును మానుకోలేకపోయాడు. కానీ.. తన 59వ పుట్టినరోజును అభిమానులతో కలిసి జరుపుకున్నప్పుడు "నేను ఇకపై స్మోకింగ్ చేయను" అని ప్రకటించాడు. అప్పటినుంచి సిగరెట్ ముట్టుకోవడం లేదు. అంటే.. కాస్త కష్టపడితే ఎవరైనా సిగరెట్ మానేయొచ్చు.

## ఇన్‌స్పైర్ చేస్తున్న అనూకి

ఈ మధ్యకాలంలో నేచర్‌తో కాస్త సమయం గడిపేవాళ్లు తక్కువ ఉండొచ్చు. కానీ, నేచర్ అంటే ఇష్టం ఉండని వాళ్లు మాత్రం ఉండరు. అందుకే ప్రకృతి ప్రేమికులే కాదు.. ప్రతి ఒక్కరూ నేచర్‌ని కాపాడాలి. "పర్యావరణంలో జరిగే మార్పులు నాశనానికి దారితీయకుండా అడ్డుకోవాలి. ఇది మన అందరి బాధ్యత. అయినా కొంతమందే దీన్ని ఆచరిస్తుంటారు. కానీ, పర్యావరణ పరిరక్షణను ఆదమరిస్తే భవిష్యత్తులో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎంతో నష్టపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఇప్పటికైనా మేలుకోండి... పర్యావరణాన్ని రక్షించండి" అని స్వీట్, క్యూట్ వార్నింగ్ ఇస్తున్నాయి అనూకి క్యారెక్టర్స్. అనూకి.. అంటే ఒకటి కాదు రెండు పాత్రలు. అందులో ఒకటి అమ్మాయి, మరొకటి అబ్బాయి. గ్రీన్‌ల్యాండ్, కెనడా, అమెరికాల్లోని ఆర్కిటిక్ ప్రాంతాల్లో నివసించే స్వదేశీ ప్రజల సమూహం (ఇన్యూట్స్) నుంచి ఇన్‌స్పైర్ అయిన క్యారెక్టర్స్ ఇవి. పర్యావరణంలో జరిగే మార్పులు, వాటి వల్ల వచ్చే సమస్యలని తెలియజెప్పడానికే ఈ పాత్రలు క్రియేట్ చేశారు. పర్యావరణ మార్పుల కారణంగా మంచు కరిగిపోతుండడంతో భూమిని జాగ్రత్తగా చూసుకోవాలనే సంకల్పంతో వరల్డ్ మొత్తం ట్రావెల్ చేస్తూ ఇన్‌స్పైర్ చేస్తుంటాయి.గ్లోబల్ వార్మింగ్, క్లైమేట్ ఛేంజ్ వల్ల మొదట ఇబ్బందులు పడేది అక్కడి ప్రజలే. కాబట్టి ఆ విషయాన్ని



ప్రపంచానికి చెప్పడానికి ఈ క్యారెక్టర్స్ ఎంటర్‌టైన్ చేస్తూ చెప్తాయి. ఎలాగంటే.. తెల్లని మంచుగడ్డను పోలినట్టు ఉండే రెండు క్యారెక్టర్స్ పాటలు పాడుతూ, డాన్స్ చేస్తూ మెసేజ్ ఇస్తాయి. అలాగే ఫ్రెండ్‌షిప్ గురించి స్టోరీలు కూడా చెప్తాయి. తద్వారా ఎన్విరాన్‌మెంట్ సమస్యలపై ప్రజలకు అవేర్‌నెస్ కల్పించడానికి ప్రయత్నిస్తాయి. అనూకి.. డిఫరెంట్ వెర్షన్‌లలో వస్తుంది. వాటి లోపల అమర్చిన లైటింగ్ వల్ల రాత్రిపూట మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి.

ఇంతకీ వీటిని క్రియేట్ చేసిన ఆర్టిస్ట్‌లు ఎవరంటే.. మొయెట్ బేటిల్, డేవిడ్ పాసెగాండ్ అనే ఫ్రెంచ్ డిజైనర్లు. వీళ్లిద్దరూ 2000లో ఇంటరాక్టివ్ డిజైన్ కంపెనీ 'అనూకి'ని స్థాపించారు. మొయెట్, గ్రాఫిక్ డిజైనర్, డేవిడ్ యానిమేటర్ స్కిల్ ఉన్న డిజిటల్ హ్యాండీమాన్. వీళ్లు ఎకోల్ సుపీరియర్ డి డిజైన్ ఇండస్ట్రీ నుంచి డిగ్రీ పొందారు.

# ఈ చీరతో శ్రీయ మీకు మాటలు రాకుండా చేస్తుంది



# ఐదేళ్ల ప్రియానిక్ కాపురంపై స్నేహితుడి కామెంట్

నిక్ జోనాస్- ప్రియాంక చోప్రా దంపతుల ఆదర్శ దాంపత్యం ఇప్పుడు ఇండియా సహా వరల్డ్ వైడ్ డిబేట్‌గా మారింది. ఈ జంట విడిపోతుందని పాపులర్ అమెరికన్ మ్యాగజైన్ పెళ్లయిన కొద్దిరోజులకే పుకార్లు సృష్టించింది. కానీ ఈ జంట అన్యోన్య దాంపత్యం అన్ని పుకార్లకు సమాధానంగా మారింది. ఐదు సంవత్సరాలకు పైగా సంతోషకర దాంపత్యం అందరికీ స్ఫూర్తి. నిక్ జోనాస్ సోదరుడు జో జోనాస్ తన భార్య సోఫీ టర్నర్ నుంచి విడిపోవడం ఆ కుటుంబంలో పెద్ద కుదుపు. ఆ సమయంలో ప్రియాంక చోప్రా భారతీయత సాంప్రదాయం నిక్ తో తన బంధాన్ని బలోపేతం చేసిందని ఆ కుటుంబంలో పెద్దలు భావించినట్టు కూడా కథనాలొచ్చాయి. ఇక నిక్- ప్రియాంక చోప్రా జంట వారి కంటూ ఒక సొంత విధానాన్ని అనుసరిస్తారు.

ముఖ్యంగా నిక్ తన కాపురంపై ఇతర పాశ్చాత్య ప్రభావం, ఇతరుల ప్రభావం పడకుండా చాలా జాగ్రత్త పడతాడని అతడి స్నేహితుడు ఒకరు వ్యాఖ్యానించారు. పెళ్లి బంధానికి ప్రాధాన్యతను ఇవ్వడం ద్వారా ప్రియానిక్ బలమైన శాశ్వత సంబంధాన్ని ఏర్పరచుకున్నారు. నిక్ జోనాస్ కుటుంబంలో పెద్దవాడు కానప్పటికీ తన మ్యూజిక్ బ్యాండ్ ని నడిపించడంలో, అదే సమయంలో వైవాహిక బంధాన్ని నడిపించడంలో అతడు స్వయంగా నాయకత్వం వహిస్తాడని స్నేహితుడు వెల్లడించాడు. నిక్ లోని పరిపూర్ణతావాద స్వభావం ప్రియాంకతో అతడి బంధాన్ని బలంగా మార్చిందని అతడు చెప్పాడు. నిక్ సోదరుడు జో జోనాస్ ఐదేళ్ల కాపురం బ్రేక్ అయింది. కస్టడీ వివాదంలో బంధం ముగిసింది. కానీ జో జోనాస్ మాదిరిగా కాకుండా నిక్ మరింత జాగ్రత్తగా ఆలోచనాత్మకంగా ఉంటాడని స్నేహితుడు అన్నారు. నిక్ ప్రియాంకను దేనికీ డిమాండ్ చేయడు.. కానీ భర్తగా తనకు తానుగా ఉన్నత ప్రమాణాలను ఏర్పరుచుకుంటాడని స్నేహితుడు తెలిపాడు. అతడు బాధ్యతాయుతంగా ఉంటాడు. ఇంటి పనులకు రిమైండర్‌లు అవసరం లేదు. ప్రియాంక ప్రయణాలు చేస్తుంది.. వర్క్ కమిట్ మెంట్ కోసం కొత్త వ్యక్తులను కలవడానికి వెళు తుంది. నిక్ ఇంట్లోనే ఉండటానికి ఇష్టపడతాడు. అతడు చాలా క్రమశిక్షణ కలిగినవాడు. కష్టపడి పనిచేసేవాడు. బాలనటుడిగా సవాళ్ల గురించి తెలుసుకుని పరిణతి చెందాడని ఒక ఇన్‌సైడర్ వెల్లడించాడు. అతడు ఒక హెచ్చరిక కథగా తన జీవితం మారకుండా ఉండాలని నిర్ణయించుకు న్నాడు. అతడి కీర్తి ప్రతిష్ఠలు పెరిగే క్రమంలో పెళ్లి బంధం బలంగా ఉండేలా చూసుకోవడానికి కట్టుబడి ఉన్నాడు.నిక్ - ప్రియాంక ఇటీవల ప్రియాంక చోప్రా సోదరుడు సిద్ధార్థ్ చోప్రా



వివాహానికి హాజరయ్యారు. వేడుకలో అందంగా నృత్యం చేస్తూ పెళ్లిని ఆస్వాధించారు. ప్రియాంక కుటుంబంతో గొప్ప అనుబంధం ఏర్పరచుకోవడానికి నిక్ రెగ్యులర్ గా భారతదేశాన్ని సందర్శిస్తాడు. న్యూజెర్సీలోని తన కుటుంబానికి పీసీని పరిచయం చేసిన తర్వాత వారి మధ్య అనుబంధం బలంగా మారింది.

# తనీషా ముఖర్జీ వార్డ్‌రోబ్ మీరు వెయిట్ చేస్తున్న ప్రతీదీ



# పూజా హెగ్డే.. సింపుల్ లుక్‌లోనూ స్టన్నింగ్ అట్రాక్షన్!



టాలీవుడ్ బ్యూటీ పూజా హెగ్డే మరోసారి తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్నాయి. న్యూ కాస్ట్యూమ్‌లో పూజా తన సౌందర్యాన్ని మరింత హైలైట్ చేస్తూ, సింపుల్ గ్లామర్ లుక్‌తో ఫ్యాన్స్ హృదయాలను దోచేస్తోంది. ఈ ఫోటోల్లో పూజా బ్లాక్ స్లీవ్‌లెస్ టాప్, వైట్ ఫ్లోరల్ స్కర్ట్ ధరించి, సన్‌లైట్‌లో మెరిసిపోతూ కనిపిస్తోంది.

ఆమె చక్కటి హెయిర్ స్టైల్, నాజూకైన చిరునవ్వు ఈ లుక్‌కు మరింత అందాన్ని చేకూర్చింది. బాల్కొని బ్యాక్‌డ్రాప్‌లో తీసిన ఈ ఫోటోలు పూజా అందాన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. అలాగే ఆమె ఇచ్చిన క్యాప్షన్ కూడా ఫ్యాన్స్‌ను ఆకర్షిస్తోంది. పూజా తన కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్స్ ఇచ్చే విధానం ఆమె ప్రత్యేకత. ఈ ఫోటోల్లో కూడా ఆమె కళ్ళలో కనిపించే ఆత్మవిశ్వాసం, మానసిక స్థిరత్వం ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తోంది.తన సాంప్రదాయ గ్లామర్‌ను ఇలా కాస్త మోడ్రన్ టచ్‌తో ప్రదర్శించడం పూజా స్టైల్‌కి యూనిక్ లుక్‌ను ఇచ్చింది. సినిమాల్లో వరుస ఫ్లాపుల తర్వాత పూజా ఇప్పుడు తన కెరీర్‌ని మళ్లీ హిట్ ట్రాక్ లోకి తీసుకెళ్లే ప్రయత్నంలో ఉంది. తమిళంలో సూర్యతో, విజయ్ సరసన “జన నాయకన్”లో నటిస్తూనే, హిందీలో షాహిద్ కపూర్, వరుణ్ ధావన్‌లతో సినిమాలు చేస్తోంది. ఈ గ్లామర్ లుక్‌లో ఆమె తన కమ్‌బ్యాక్‌కి సైగ ఇచ్చినట్టే అనిపిస్తోంది.పూజా ఇలాంటి స్టైలిష్ లుక్స్‌తో తన ఫ్యాన్ బేస్‌ని మరింత పెంచుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ఆమె సోషల్ మీడియా ప్రొఫైల్‌లో హైలైట్‌గా నిలుస్తోంది. మరి ఈ అందాల బొమ్మ త్వరలోనే మరో సూపర్ హిట్‌తో తిరిగి టాప్ లీగ్‌లోకి వస్తుందా? అనేది చూడాలి. కానీ ఈ ఫోటోలు చూస్తుంటే ఆమె గ్లామర్ స్ట్రీమ్ ఇంకా తగ్గలేదని స్పష్టమవుతోంది. అలాగే తెలుగులో కూడా ప్రస్తుతం ఒక ప్రాజెక్టులో నటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.